


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 528 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమాం 19- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/

# తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు

- ప్రజాప్రయోజనాలే ధ్యేయంగా బడ్జెట్ రూపకల్పన
- బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- శాసన మండలిలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ సమర్పణ
- ప్రతిపక్షనేత కేసీఆర్ గైర్హాజర్
- దళితులకు పెద్దపీట
- సంక్షేమ వసతి గృహాల్లో 'కామన్ డైట్' స్కీం
- సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్నాం
- మహిళలకూ ప్రాధాన్యం ఇచ్చాం...
- దళితులకు పెద్దపీట : భట్టి

- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- వృద్ధి రేటు 10.1 శాతం
- స్థూల ఉత్పత్తి రూ.16,12,579 కోట్లు
- తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు





హైదరాబాద్: రూ. 3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు. మూలధన వ్యయం రూ. 36,504 కోట్లు. వ్యవసాయ శాఖ రూ. 24,439 కోట్లు. పశు సంవర్ధకం రూ. 1,674 కోట్లు. పౌరసరఫరాల శాఖ రూ. 5,734 కోట్లు. విద్యా రంగం రూ. 23,108 కోట్లు. కార్మిక శాఖ రూ. 900 కోట్లు. 2లో



## రాష్ట్రాలకు మూటలు మోసిందే మీరే బిఆర్ఎస్ కు సీతక్క కౌంటర్

హైదరాబాద్,: ఇతర రాష్ట్రాలకు మూటలు మోసింది కేటీఆర్ అని, కేసీఆర్ మూటలు తీసుకున్న వారంతా ఆగం అయ్యారని మంత్రి సీతక్క ఆరోపించారు. అప్పుల గురించి కేటీఆర్ మాట్లాడడం మిలినీయం జోక్ అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మోయలేనంత అప్పుల కుప్పగా మార్చింది టీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. 2లో



## సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా బడ్జెట్ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, : సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లులా రాష్ట్ర బడ్జెట్ ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ ఉందన్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అని, అన్ని రంగాలకు అన్ని వర్గాలకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. 2లో



## కెనడాను 'దరిద్రగొట్టు దేశం'గా అభివర్ణించిన ట్రంప్

కెనడాపై మరోసారి ధ్వజమెత్తిన ట్రంప్
కెనడాతో వేగలేమని వెల్లడి
కెనడాకు ఏటా 200 బిలియన్ డాలర్లు ఇస్తున్నామని స్పష్టీకరణఅందుకే కెనడాను 51వ రాష్ట్రం అంటున్నామని వివరణ
ట్రేడ్ వార్ కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 2లో



## తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ సెంటర్.. !

అమెరికా మల్టీ నేషనల్ సంస్థ మెక్‌డొనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా ఆఫీసును 2,000 మంది ఉద్యోగులతో ప్రారంభించనుంది. 2లో



## ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ!

### బడ్జెట్ బుక్ లో ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలే

- ప్రభుత్వం కట్టిన అప్పు రూ.30 వేల కోట్ల మాత్రమే..
- లక్ష 40వేల కోట్లు కట్టామంటున్నారు
- రాష్ట్రం ఏర్పడినప్పటి అప్పు 4,37,000 కోట్లు
- పరనింద తప్ప బడ్జెట్‌లో ఏం లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

2లో

హైదరాబాద్, : తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే..




## 2025 ఫలితాలు విడుదల

హైదరాబాద్ : (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ 2025) రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఇవాళ మధ్యాహ్నం అధికారులు ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులు ఈ వెబ్‌సైట్‌లో ఫలితాలు తెలుసుకోవచ్చు.

## ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతున్నాం

- ఎస్సీ వర్గీకరణ తొలి అడుగు
- ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం మనదే
- విశ్వవిద్యాలయాల్లో వీసీలుగా అవకాశం ఇచ్చాం
- రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ నేతలు



హైదరాబాద్, : ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో నేడు అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2నిమిషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. 2లో

## కేటీఆర్‌పై కేసు కొట్టివేత



హైదరాబాద్ : కేటీఆర్‌పై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని ఎంపీ అనిల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షలతో తనపై కేసు నమోదు చేశారని వాదనల సందర్భంగా కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది. 2లో

# తెలంగాణ బడ్జెట్ ఏ రూ.3,04,965 కోట్లు

హైదరాబాద్: రూ. 3,04,965 కోట్లతో తెలంగాణ బడ్జెట్ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు. మూలధన వ్యయం రూ.36,504 కోట్లు. వ్యవసాయ శాఖ రూ.24,439 కోట్లు. పశు సంవర్ధకం రూ.1,674 కోట్లు. పౌరసరఫరాల శాఖ రూ.5,734 కోట్లు. విద్యా రంగం రూ.23,108 కోట్లు. కార్మిక శాఖ రూ.900 కోట్లు. పంచాయతీరాజ్ శాఖరూ.31,605 కోట్లు. మహిళా శిశు సంక్షేమ శాఖ రూ.2,862 కోట్లు. ఎస్సీ సంక్షేమం రూ. 40,232 కోట్లు. ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు. బీసీ సంక్షేమం రూ. 11,405 కోట్లు. కేటాయించారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

రూ.3.20 లక్షలతో తెలంగాణ బడ్జెట్

తెలంగాణ బడ్జెట్కు మంత్రివర్గం ఆమోదం

మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి విక్రమార్క

యువతకు ఈ బడ్జెట్లో ఎక్కువ కేటాయింపులు ఉండే ఛాన్స్

తెలంగాణ సుస్థిర అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం

ప్రతి పౌరుడికి మెరుగైన వైద్యం కోసం చర్యలు తీసుకుంటున్నాంవిద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ముందుకెళు_న్నాం

రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం



ముందుకెళ్తోందినీకు కనిపించిన బలహీనులైన నిరుపేద ముఖాన్ని గుర్తు తెచ్చుకో.. నువ్వు తీసుకున్న చర్య అతడికి ఉపయోగపడుతుందో లేదో అని నిన్ను నువ్వే ప్రశ్నించుకో అన్న మహాత్మా గాంధీ మాటలను గుర్తుచేసిన భట్టి విక్రమార్క

గాంధీ మాటలను పాటిస్తూ ముందుకెళ్తున్నాం.

ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేస్తున్నామన్న భట్టి

ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది

జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన అందించడంలో సఫలీకృతమయ్యామని భావిస్తున్నాం

తెలంగాణ ప్రజలు మాపై విశ్వాసంతో అధికారం అప్పగించారు

తెలంగాణ ప్రజలు అప్పగించిన బాధ్యతను వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టలేదు

తెలంగాణ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాంకొందరు ప్రభుత్వంపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారుప్రజలకు నిజం చెప్పకపోతే అవాస్తవాలను నిజాలని నమ్మే అవకాశం ఉంది

## తెలంగాణలో మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ సెంటర్..!

అమెరికా మల్టీ నేషనల్ సంస్థ మెక్‌డొనాల్డ్స్ తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్స్ ఇండియా గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా ఆఫీసును 2,000 మంది ఉద్యోగులతో ప్రారంభించనుంది.

కాగా, హైదరాబాద్‌లో గ్లోబల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మెక్‌డొనాల్డ్స్ ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ ని తమ రాష్ట్రంలో స్థాపించడానికి పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న తరుణంలో, మెక్‌డొనాల్డ్స్ తన పెట్టుబడులకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకోవడం పట్ల తాను గర్వపడుతున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం అసెంబ్లీ ఛాంబర్‌లో మెక్‌డొనాల్డ్స్ చైర్మన్ మరియు %జజుూ% క్రిస్ కెంప్కెజెన్స్కి, కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. గ్లోబల్ సెంటర్ స్థాపనకు ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, మెక్‌డొనాల్డ్స్ తన ప్రపంచ కార్యాలయాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేసింది.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. మెక్‌డొనాల్డ్స్ ప్రతినిధుల బృందంలో సీఈవో తో పాటు గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా చర్చల్లో ఉన్నారు.

## మీ జాతికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతున్నాం.. సీఎం రేవంత్

ఎస్సీ వర్గీకరణ తొలి అడుగు

ఎస్సీ వర్గీకరణ చేసిన తొలి రాష్ట్రం మనదే

విశ్వవిద్యాలయాల్లో వీసీలుగా అవకాశం ఇచ్చాం

రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ నేతలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో నేడు అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2నిమిషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు.

పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తరతరాలుగా ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ జరగలేదని గుర్తు చేశారు.

ఎన్నటికైనా ఎస్సీ సమాజం తమ ప్రభుత్వాన్ని గుర్తు పెట్టుకోవాలనే ఈ జాతికి న్యాయం చేశానన్నారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేస్తామని భరోసానిచ్చారు. ఎన్నో ఏళ్ల చిక్కుముడికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పరిష్కారం చూపించామంటూ ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికీ సీఎంగా మీ వాడే ఉన్నాడని భావించాలని, ఎస్సీ కులాల సంక్షేమం, అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి మరింత ధైర్యం చెప్పారు.

రాహుల్ ను, కేబినెట్ ను అభినందించండి..

“నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని%ొ% కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్నా అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు.. పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీంకోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారు.

మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీంకోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ ను పెట్టి పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే%ొ% కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం. బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాదా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూకి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ ను వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టి కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం%ొ% అని రేవంత్ పేర్కొన్నారు.

## బడ్జెట్?లో ప్రవచనాలు ఎక్కువ .. పైసలు తక్కువ! :ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, : తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు అప్పు కట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం శుద్ధ అబద్ధమన్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలిందని కవిత మండిపడ్డారు.

పర నింద తప్ప ఏం లేదు

%బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి అన్నారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదని, రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారని అన్నారు. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

## రాష్ట్రాలకు మూటలు మోసిందే మీరే బిఆర్ఎస్ కు సీతక్క కౌంటర్

హైదరాబాద్,: ఇతర రాష్ట్రాలకు మూటలు మోసింది కేటీఆర్ అని, కేసీఆర్ మూటలు తీసుకున్న వారంతా ఆగం అయ్యారని మంత్రి సీతక్క ఆరోపించారు. అప్పుల గురించి కేటీఆర్ మాట్లాడడం మిలినీయం జోక్ అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మోయలేనంత అప్పుల కుప్పగా మార్చింది టీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. బీఆర్ఎస్ బడ్జెట్ అంతా కోతల బడ్జెట్ అని, అందుకే ప్రజలు వాతలు పెట్టారని అన్నారు. ఇది బీఆర్ఎస్ మాదిరి అహో ఓహో భజన బడ్జెట్ కాదన్నారు. మహిళా, రైతు, యువత, అట్టడుగు వర్గాల సంక్షేమ బడ్జెట్ ఇదన్నారు. 100% ఇది వాస్తవిక బడ్జెట్ అని, వాస్తవాలను ప్రతిబింబించే విధంగా బడ్జెట్ ఉందన్నారు.

సాంఘీక సంక్షేమ శాఖ తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కి అధిక నిధులు కేటాయించామన్నారు. గుంట భూమి లేని ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 600 కోట్ల బడ్జెట్ కేటాయించామన్నారు. మహిళా శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకుని ఎక్కువ నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఆర్థిక ఒత్తిడిలో ఉన్నా ఆరు గ్యారెంటీలకు అధిక ప్రాధాన్యతనిచ్చామని వెల్లడించారు. ఆర్థిక అవకాశాలు, ప్రజల వసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన సమగ్ర బడ్జెట్ ఇదన్నారు. 100% మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిన బడ్జెట్ అని, ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మరింత బలోపేతం చేసే దిశలో, మహిళలకు మరిన్ని వ్యాపార అవకాశాలు కల్పించేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. సమగ్ర అభివృద్ధి, సామాన్యుల సంక్షేమం, సామాజిక న్యాయానికి అద్దం పట్టేలా తెలంగాణ బడ్జెట్ ఉందని చెప్పారు.

## సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా బడ్జెట్ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, : సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లులా రాష్ట్ర బడ్జెట్ ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా బడ్జెట్ ఉందన్నారు. ఇది సామాన్యుల బడ్జెట్ అని, అన్ని రంగాలకు అన్ని వర్గాలకు మేలు చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. తెలంగాణ 2025-26 రాష్ట్ర బడ్జెట్ అన్నివర్గాల సమున్నతికి అద్దం పట్టేవిధంగా ఉందని, విద్య, వైద్యం, ఉపాధి, పారిశ్రామిక, మహిళా, రైతుల విభాగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రభుత్వం కేటాయించిన నిధులు రానున్న కాలంలో ఉత్తమ ఫలితాలను ఇవ్వనున్నాయి.

ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా

పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలలో ప్రధానమైన ఆరు గ్యారంటీలకు నిధులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇచ్చిన హామీలకు బడ్జెట్‌లో నిధుల రూపు కల్పించి చేతల ప్రభుత్వమని నిరూపించుకోవడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధి పథకాలను ప్రజా సంక్షేమాన్ని సమతూకంగా పాటిస్తూ దాదాపు మూడు లక్షల కోట్లకు పైగా బడ్జెట్‌గా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం సఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దళిత , బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోగతికి మార్గదర్శనం చేసే ఈ బడ్జెట్‌లను శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టి సువర్ణాధ్యాయానికి శ్రీకారం చుట్టారన్నారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు కాంగ్రెస్ నిబద్ధతను ప్రస్ఫుటిస్తుంది. ఈ తెలంగాణ బడ్జెట్ ప్రస్తుత, భవిష్యత్ తరాల ప్రగతికి ఉజ్వల బాట వేస్తుందని అన్నారు.

## కెనడాను ‘దరిద్రగొట్టు దేశం’గా అభివర్ణించిన ట్రంప్

కెనడాపై మరోసారి ధ్వజమెత్తిన ట్రంప్

కెనడాతో వేగలేమని వెల్లడి

కెనడాకు ఏటా 200 బిలియన్ డాలర్లు ఇస్తున్నామని స్పష్టీకరణ

అందుకే కెనడాను 51వ రాష్ట్రం అంటున్నామని వివరణ

ట్రేడ్ వార్ కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ దేశం “అత్యంత దరిద్రగొట్టు దేశాలలో ఒకటి” అని ఆయన అభివర్ణించారు. ఒక ఇంటర్వ్యూలో, ఇతర దేశాలతో పోలిస్తే కెనడా పట్ల ఎందుకు కఠినంగా ఉంటున్నారని ప్రశ్నించగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తాను ప్రతి దేశంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో సంబంధాలు కలిగి ఉంటానని, కానీ కెనడాతో వ్యవహరించడం చాలా కష్టమని, కెనడా పరమ చెత్త దేశాల్లో ఒకటిగా అనిపిస్తుందని విమర్శించారు. కెనడాను 51వ రాష్ట్రంగా ఎందుకు పేర్కొంటున్నదీ కూడా ట్రంప్ వివరించారు. కెనడాకు అమెరికా ఏటా 200 బిలియన్ డాలర్లు సబ్సిడీ ఇస్తోందని స్పష్టం చేశారు. అందుకే కెనడాను కూడా రాష్ట్రం అంటున్నామని వెల్లడించారు. అయితే, కెనడా తమకేమీ అవసరం లేదని, వారి కలప, శక్తి వనరులు, ఆటోమొబైల్స్ కూడా అక్కర్లేదని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల మార్క్ కార్నీ కెనడా ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ట్రంప్ వ్యాఖ్యలపై కార్నీ స్పందిస్తూ, ట్రంప్ తన నోటి దురుసు వ్యాఖ్యలను ఆపితేనే చర్చలకు సిద్ధమని తేల్చి చెప్పారు.

## 2025: ఫలితాలు విడుదల

హైదరాబాద్ : గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ 2025) రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఇవాళ మధ్యాహ్నం అధికారులు ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష రాసిన అభ్యర్థులు ఈ వెబ్‌సైట్‌లో ఫలితాలు తెలుసుకోవచ్చు. %+ూజు% పరీక్షను ఐఐటీ రూర్కీ(%××ు =శీశీతీనివవ%) నిర్వహించిన సంగతి అందరికీ తెలిసిందే.దేశవ్యాప్తంగా మొత్తం 8.37 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. సుమారు 80శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. ఫిబ్రవరి 1, 2, 15, 16 తేదీల్లో పరీక్షలు నిర్వహించారు. స్కోరు కార్డులు మార్చి 28నుంచి మే 31వరకు డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. డౌన్‌లోడ్ ఆలస్యం చేస్తే రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఎంటెక్(%జుమీవఎష్ట్ర%), పీహెచ్‌డీ(%ూఎణ%) కోర్సుల్లో ప్రవేశాలకు ఈ %+ూజు% పరీక్షలు నిర్వహిస్తారనే సంగతి కూడా అందరికీ తెలిసిందే.

# రాష్ట్ర విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రేవంత్ సర్కార్



**-నిరాశ పరిచిన రాష్ట్ర బడ్జెట్.**

**-పన్నాల గోపాల్ రెడ్డి టిపిటిఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి.**

అక్షర విజేత ఖమ్మం:

విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించిరాష్ట్ర ప్రజలని ప్రైవేట్ విద్య వైపు నెడుతున్న ప్రభుత్వ విధానాలు. మొత్తం బడ్జెట్: 3,04, 965 కోట్లు అందులో విద్యా శాఖకు కేటాయించింది23,108కోట్లు (7.57%) మాత్రమే! గత బడ్జెట్ లో విద్యారంగానికి: 21,292 కోట్లు(7.3%)ఈ బడ్జెట్లో గత బడ్జెట్ కంటే 1,816 కోట్లుమాత్రమేఅధికం.విద్యారంగానికి బడ్జెట్లో కేటాయింపులు అంతంత మాత్రమే!ఇది అత్యంత విచారకరం. రాష్ట్ర విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రేవంత్ సర్కార్. పన్నాల గోపాల్ రెడ్డి అధ్యక్షులు టీజేఎస్ నల్గొండ (టి పి టి ఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి).

# బీసీ,,ఎస్సీ బిల్లును శాసనసభ లో ఆమోదం సందర్భంగా మండల కాంగ్రెస్ బీసీ సెల్ తరపున ధన్యవాదాలు




అక్షర విజేత ముదిగొండ:

బిల్లుల ఆమోదంపై ముదిగొండ మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పల్లపాటి కృష్ణ ఆధ్వర్యంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకి పాలాభిషేకాలతో హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు.

బీసీ 42% రిజర్వేషన్ ను ఆమోదింపజేయడం పట్ల ముదిగొండ మండల కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఇది చరిత్రలోనే నిలిచిపోయే ఘట్టం అని ఆయన పేర్కొన్నారు.రాహుల్ గాంధీ సూచనల మేరకు బిల్లును శాసనసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన చెప్పారు. బిల్లును ఆమోదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శాసనసభలో ఆమోదింపజేసిన వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు. తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బి –బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు, నాయకులు పసుపులేటి దేవేంద్రం,బుల్లెట్ బాబు,మట్టా రవీందర్ రెడ్డి, అయినాల నరసింహారావు,మహమ్మద్ అజ్గర్,బిచ్చాల బిక్షం,వల్లూరి భద్రారెడ్డి, చెరుకుపల్లి రాంబాబు,ఎస్కె గుడే సాహెబ్, దొంతగాని నాగరాజు, సామినేని శంబయ్య, బుచ్చయ్య చౌదరి, చిమ్మసర్ధి ఎల్లయ్య, పిల్లుట్ల రాఘవ,ఆదినారాయణ రెడ్డి, వీర రాఘవులు,బాబు రాంరెడ్డి, చిలకల రామకృష్ణ, చావగాని వెంకట నాగప్రసాద్, గోవిందరావు, వట్టికూటి ఉపేందర్,తిరుపతిరావు, మందడపు ఉపేందర్, సోమయ్య గౌడ్,మరికంటి వెంకన్న,పూర్ణయ్య,బెందు లక్ష్మణ్, రాంబాబు, చెరుకుపల్లి వెంకటేశ్వర్లు,మీగడ నాగేశ్వరరావు, పంజాల రాజేష్, ఏలూరి హనుమంతరావు, షేక్ రహీంతుల్లా,కోలేటి జానకిరామ్, తాళ్ల నాగయ్య, బొంత నాగరాజు, రమణ,ఆముదాల వీరబాబు,గంగుల నరేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అన్యాయం.

**-మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి, ఈ.సి శేఖర్ గౌడ్ కు నామినేటెడ్ పదవి ఇవ్వాలి.**

**-మంచాల కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు, సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

మంచాల మండలం కేంద్రంలో బుధవారం పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు ముదిరాజ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లోపని చేస్తున్న సీనియర్ నాయకులకు కార్యకర్తలకు సరైన ప్రాధాన్యత లేదు కొత్తగా పార్టీలోకి వచ్చిన నాయ కులకే పార్టీ పెద్దలు ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. మంచాల మండలం నుండి ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీలో డైరెక్టర్ పదవి కోసం ఆరుట్ల గ్రామంనుండి కావాలి బుగ్గరాములు ముదిరాజ్ లోయపల్లి గ్రామం నుండి రామచంద్రి చిత్తపూర్ నుండి జిలమోని పాండు ముదిరాజ్ ముదిరాజ్ తిప్పయిగూడ గ్రామం నుండి జెనిగె కొమురయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు దరఖాస్తులు ఇచ్చి డైరెక్టర్ పదవి కావాలని పలుమార్లు విన్నవించు కున్నారు. ఈ నలుగురు కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అందులో బీసీ నాయకులు ఎ ఒక్కరికీ మార్కెట్ కమిటీలో చోటు దక్క లేదు అన్నారు. మా మంచాల మండలంలో పార్టీలోకి కొత్తగా వచ్చిన కొంతమంది నాయకులు మమ్మల్ని కాదని మీరు ఏ కార్యక్రమం చేసిన కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయిస్తాం అని మేము చెప్పిందే వేదంఅని సీనియర్ నాయకులను ఆందోళనకు గురి చేస్తున్నారు. అలాంటి నాయకుల వల్ల ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి చెడ్డ పేరు వస్తుంది అన్నారు. అలాంటి నాయకుల తీరు మార కుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుంది అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంపై దృష్టి పెట్టి ప్రియతమా ఒకడైనమిక్ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి మొదటినుండిపార్టీలో పని చేస్తున్న నాయకులకు కార్యకర్తల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి న్యాయం చేయాలి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోకాంగ్రెస్ పార్టీ లో సీనియర్ నాయకుడు అందులో బీసీ నాయకుడు మంచి పేరు అన్న నాయకుడు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెన్నంటే ఉంటున్న ఈ.సి.శేఖర్ గౌడ్ (మామ)కు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నామినేటెడ్ పదవి ఇచ్చిన్యాయం చేయాలని మీడియా ద్వారా పార్టీ అధిష్టా నాన్ని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వెదిరె వెంకట రమణారెడ్డి, మంచాల మండలం వైయస్ఆర్ యువసేన నాయకుడు లోంగారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కార్యక్రమం






**-వాస్తవాల తోనే సమాజంలో విలువలు, జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్.**

**-కే యం డి సి లో వికసిత్ భారత్ యువ పార్లమెంట్,మూడు జిల్లాల నుంచి 102 మంది హాజరు.**

అక్షర విజేత ఖమ్మం:

ప్రస్తుత సమాజంలో వాస్తవాల తోనే విలువ ఉంటుందని దీనిని యువతి యువకులు పాటించాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అభిప్రాయపడ్డారు. బుధవారం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఖమ్మంజరిగిన వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు తెలివి ఉంటుంది కానీ దానిని సక్రమమైన మార్గంలో పెట్టుకొనిసద్వినియోగంచేసుకోవటంలో విఫలమవుతున్నారని చెప్పారు. భారత ప్రభుత్వం ఎంతో గొప్పదని కోట్లాదిమంది ప్రజలు తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం తెచ్చుకున్నారని దీనిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. నేటి యువత సక్రమమైన మార్గంలో నడిచి అభివృద్ధికి దోహదం చేసేలా ఉండాలని చెప్పారు. యువత కు ఓటు విలువ తెలుసని దీనిపట్ల అప్రమత్తతను వ్యవహరించి సరైన నాయకులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. పార్లమెంటులో అత్యధికంగా యువతలే ఉండాలని ఇందుకోసం కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యంను కాపాడేందుకు ప్రతి ఒక్కరిపై ఉందని ఇందుకోసం యువత రాజకీయాల్లోకి వచ్చి సేవలను అందించాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కోట అప్పిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు యువత భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను కేటాయించడం సంతోషకరమన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ దేశం పట్ల యువతకు భిన్నమైన అభిప్రాయం ఉండటం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎన్ శ్రీనివాసరావు, నెహ్రూ యువకాకేంద్ర అధికారి కే భానుచందర్, వికసిత్ భారత్ నోడల్ చైర్మన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి రమణారావు, పోటీల నిర్వహణ జ్యూరీ అధికారులు ప్రొఫెసర్ సీతారాం, దినేష్, రవికుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఒక దేశం ఒకే ఎన్నికలకు యువత సై దేశవ్యాప్తంగా ఒకే ఎన్నిక లు ఉండాలని యువత స్పష్టం చేసింది. వికసిత్ భారత్ యువపార్లమెంటులో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ప పాల్గొన్నారు కళాశాలలో జరిగిన పోటీల్లో అత్యధికులు ఒకే దేశం ఒకే ఎన్నిక ఉండాలని కోరారు. ప్రతి యువతీ యువకులకు మూడు నిమిషాల చొప్పున నిర్వాహకులు సమయాన్ని కేటాయించారు. దీంతో వారు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక పై తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా కావాలని స్పష్టం చేశారు. ఇందులో కొద్దిమంది ఒకే దేశం ఒకే ఎన్నిక ఉండాలని తెలపగా మరి కొంతమంది దీనివల్ల నష్టాలే ఎక్కువ ఉంటాయని తెలిపారు. పాలనపరంగా కొన్ని సమస్యలు ఏర్పడే అవకాశాలు ఉంటాయని యువకులు వివరించారు.

# రాజీవ్ వికాస్ పథకం అర్హులైన నిరుద్యోగులందరికి వర్తిస్తుంది

**-సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.**

**-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 1100 కోట్ల రూపాయల కేటాయించడం అభినందనీయం.**

**-తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ.**



అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకు మార్చ్ 25 వ తేదీన ఢిల్లీలో సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు,జిల్లా మరియు అసెంబ్లీ అధ్యక్షులు మరియు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కోరారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగుల కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.. అర్హులైన వారందరికీ ఈ పథకం వర్తిస్తుందని అన్నారు,ఐదు లక్షల మందిరి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి 5 వేల మందికి 6 వేల కోట్లు,ఈనెల15 నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు..ఒక్కటే రోజున 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు 11,000 కోట్ల రూపాయలు కేటాయించడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మమైన దన్నారు..రెసిడెన్షియల్ పాఠశాలలలోచదివే విద్యార్థులు భవిష్యత్తులో ప్రపంచాన్ని శాసించే సంస్థల్లో పని చేసే విధంగా ఎదుగుతారన్నారు.. నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, మంత్రులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు వేజెల్ల సాయి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బెజ్జం గంగాధర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి కష్టలా క్రాంతి , యువజన కాంగ్రెస్ ఖమ్మం పట్టణ అధ్యక్షుడు చిలకపెల్లి కిరణ్ , యువజన కాంగ్రెస్ వైరా నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఇజ్జ గాని సత్యం, పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇబ్రహీం, పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రమేష్, కూసుమంచి మండల అధ్యక్షుడు వినయ్, ముదిగొండ మండల అధ్యక్షుడు నాగరాజు, కొంజర్ల మండల యువత అధ్యక్షుడు వడ్డబోయిన ముత్తారం ,మద్ది రాజారెడ్డి, గార్ల సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన వరితో అసెంబ్లీ ప్రాంగణంలోబీఆర్ఎస్,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళన





**-బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆందోళనలో పాల్గొన్నా ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.**

అక్షర విజేత ఖమ్మం :

రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండుతున్నయంటే.. ముందుచూపు లేని ఈ సన్నాసి ప్రభుత్వం.. మూర?పు ప్రభుత్వమే కారణం, లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్న దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమే,ఎండల వలన పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యమంత్రి చేతకాని మాటలు చెబుతున్నాడు.. దానికి ముమ్మాటికి కారణం రేవంత్ రెడ్డినే రేవంత్ రెడ్డి చేతకానితనం తెలివిలేని తనం సాగునీటి నిర్వహణ ప్రాజెక్టుల నిర్వహణ చేయలేని, చేతకానిలేని తనం వల్లనే పంటలు ఎండిపోతున్నాయి రైతుల పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వం తన బాధ్యత మర్చిపోయింది కాబట్టే పంటలు ఎండిపోతున్నాయి ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ. 25 వేల రూపాయల చొప్పున పంటల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాము ఎండిన ప్రతి ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి ఈ మేరకు రైతన్నలకు నష్టపరిహారం ఇచ్చేందుకు ఈ బడ్జెట్ లోనే నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం, రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరపున మేము డిమాండ్ చేస్తున్నాము,ఎండిపోయిన పంటల అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు రైతులకు అండగా భరోసాగా ఉండేందుకు ఆయా ప్రాంతాల్లో మా పార్టీ పర్యటిస్తుంది.అన్నీ ఉన్న అంగట్లో శని అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సోయిలేదు బాధ లేదు.480 మందికి పైగా రైతన్నలు రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదు. కేసీఆర్ గారి మీద కోపంతో మేడిగడ్డను ఎండబెట్టడం వలన రైతన్నలకు ఇబ్బంది అవుతున్నది. కాళేశ్వరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక దోపిడీ చేస్తుంది.. బ్రోకర్ల మాదిరి ప్రభుత్వమే ఇసుక వ్యాపారం చేస్తుంది . గోదావరి పరివాహక ప్రాంతంలో పూర్తిగా పంటలు ఎండుతున్నా.. రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడిగి నిలుచున్నది.సాధారణంగా అత్యధిక వర్షపాతం రాష్ట్రంలో నమోదు అయిన జలాలను వాడుకునే తెలివి ప్రభుత్వానికి లేదు. కృష్ణా జలాలను వాడుకొని కృష్ణ పరివాహక ప్రాంతంలో సమృద్ధిగా పంటలు పండించాము. గతంలో ఎండిన పంటలు ఈరోజు ఎందుకు ఎండిపోతున్నాయి. ఈరోజు తెలంగాణ పంటలను, రైతన్నలను ఎండబెడుతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. 22% కృష్ణా నీటిని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాడలేదు అందుకే పంటలు ఎండిపోతున్నాయి.. రైతన్నలు తమ పంటలను మేకలు, గొర్లకు మేతగా వేసే పరిస్థితి ఉంది.. దేవాదులకు పంపుల నిర్వాణ కోసం రూ. 6 కోట్ల రూపాయలు ఇవ్వకపోవడం వలన రూ. 600 కోట్లకు పైగా నష్టం జరిగింది. లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నది..మా నాయకులు ఈ దున్నపోతు ప్రభుత్వాన్ని మొద్దునిద్ర లేపే దాకా దేవాదుల పంపులను పట్టించుకోలేదు.అందుకే అంటున్నాము ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు, కాలం తెచ్చిన కరువు కాదంటున్న.. రేవంత్ రెడ్డి కేసీఆర్ పైన ఉన్న గుడ్డి ద్వేషంతో తెచ్చిన కరువు ఇది.





# ప్రజాస్వామ్య స్ఫూర్తి,సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి





**-స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజాస్వామ్యం లభించింది.**

**-మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశం.**

**-కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**అక్షర విజేత ఖమ్మం:**

ప్రజాస్వామ్య స్ఫూర్తి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం స్థానిక కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమే పార్లమెంట్ వ్యవస్థ అన్నారు. ప్రస్తుతం మన దగ్గర ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థ దాదాపు 150 సంవత్సరాలకు పైగా చేసిన పోరాట ఫలితంగా వచ్చిందని, దాదాపు 5 నుంచి 6 కోట్ల మంది ప్రాణాలను అర్పించి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు నిస్వార్థంగా కృషి చేసిన భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మనస్సులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రపంచంలో మహిళలకు ముందుగా ఓటు హక్కు కల్పించింది భారతదేశమేనని అన్నారు. జీవన విధానంలో యవ్వనం చాలా ముఖ్యమైనదని, గత జనరేషన్ కంటే ప్రస్తుత యువతకు జ్ఞానాన్ని పెంచుకునేందుకు మంచి అవకాశం లభించిందని అన్నారు. మనకు ఉన్న పరిజ్ఞానాన్ని మంచి మార్గాల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న చదువు, సంపదను ఉపయోగించి సమాజంలో మరో నలుగురికి సహాయం చేయాలని అన్నారు.మనం మాట్లాడే అంశాలను తప్పనిసరిగా పాటించాలని, వాస్తవాలను మాట్లాడటం నేర్చుకుంటేనే సమాజంలో మనకు విలువ ఉంటుందని అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో కూడా నేడు అధికంగా వివక్ష ఉంటుందని అన్నారు. అమెరికాలో నేటికి నల్ల జాతీయులకు హక్కులు లభించడం లేదని, మన భారతదేశంలో మాత్రమే అందరికీ సమాన హక్కులు ఉన్నాయని తెలిపారు.విభిన్నమైన సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు, పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ నేడు దృఢంగా ప్రపంచం ముందు నిలబడిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని సంరక్షించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఆలోచనలు, దేశం పట్ల వారి నిబద్ధత, వివిధ రంగాలలో వారు రూపొందించే పాలసీలను అర్థం చేసుకొని ఓటు వేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళలకు భద్రత, మౌళిక వసతులు కల్పన, అభివృద్ధి చర్యలు వంటి అంశాలపై చర్చలు జరగాలని అన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల అఫిడవిట్, క్రిమినల్ కేసులు, ఆస్తుల వివరాలను ఆన్ లైన్ లో పెట్టడం జరుగుతుందని, యువత వీటిని తప్పని సరిగా పరిశీలించి తమ నాయకున్ని ఎంపిక చేయాలని అన్నారు.దేశంలో మనం కోరుకున్న మార్పు సాధ్యం కావాలంటే మనం ముందడుగు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రాణాలు పణంగా పెట్టి ప్రజాస్వామ్యం తెచ్చుకున్నామని, ఇటువంటి దేశాన్ని కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలని అన్నారు. మనం నమ్మిన సిద్ధాంతం ఇతరులతో చర్చించాలని అన్నారు. వాస్తవాలకు అనుగుణంగా అభిప్రాయాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. జీవితంలో మనం ఇతరుల కోసం ఏం చేస్తామనే దానిపై మనకు విలువ ఉంటుందని అన్నారు. ప్రపంచానికే మార్గదర్శకంగా ప్రజాస్వామ్య విలువలు కాపాడడంలో భారతదేశం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణారావు, శ్రీ కవితా ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ కోట అప్పి రెడ్డి, జిల్లా ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎన్. శ్రీనివాస్ రావు, ఎస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వనజ, ఎన్.వై.కె. కో ఆర్డినేటర్ భాను చందర్, జ్యూరీ మెంబర్ లు ఆర్. సీతారామారావు, కొండపల్లి శ్రీరామ్, పి దినేష్, డాక్టర్ కె. రవి కుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం. రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షర విజేత / పరకాల ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల జన గణన సర్వే అనుగుణంగా లకు 42% వాట విద్యా, ఉపాధి, రాజకీయ అవకాశాలు కనిపిస్తూ, వర్గీకరణ ఈ రెండింటిని అసెంబ్లీలో బిల్లు ఆమోదింప చేసినందుకుగాను పరకాల రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో పరకాల పట్టణంలో రేవంత్ రెడ్డి మరియు భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, మహేష్ కుమార్ గౌడ్ ల చిత్రపటానికి పాలాభిషేకం ఈ కార్యక్రమం పరకాల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనైనది ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మల్లక్కపేట అంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ అంబీరు మహెందర్, డైరెక్టర్ దాసరి బిక్షపతి మరియు పరకాల కౌన్సిలర్స్ మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శిలు, సీనియర్ నాయకులు మరియు యువజన సంఘం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హాల్ టికెట్ ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేసే స్కూల్స్ గుర్తింపును రద్దు చేయాలి

**-ఫీజులు కట్టకపోతే హాల్ టికెట్ ఇవ్వం ఇది స్కూల్ లా,వ్యాపార సంస్థలా..?**

**-విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ స్కూల్ లను మూసివేయాలి**

**-ప్రైవేట్ స్కూల్ ల అక్రమాలపై ఎందుకు దృష్టి సారించడం లేదు**

**-ప్రైవేటు స్కూల్ లపై ప్రభుత్వ విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**-పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్**




**అక్షరవిజేత మహబూబాబాద్**

విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు ఇక హద్దు మీదిపోతున్నాయని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు.మహబూబాబాద్ జిల్లాలోని అనేక ప్రైవేటు స్కూల్ లు పరీక్షల సమయాన్ని ఆసరాగా చేసుకొని తల్లిదండ్రులపై భయాందోళనలు కలిగిస్తున్నాయి.ఫీజులు చెల్లించకపోతే హాల్ టికెట్ ఇవ్వం అంటూ విద్యార్థులను బెదిరిస్తున్నాయి.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఒత్తిడికి గురవుతున్నారు.ఈ అసహ్యకరమైన ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తూ పీడీఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.విద్యార్థుల హక్కులను కాలరాస్తు విద్యను వ్యాపారంగా మార్చిన స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులను పరీక్షలకు అనుమతించేందుకు భారీ మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్నాయి.ఇది నేరం మాత్రమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు.స్కూల్ ల యజమాన్యాలు తమ లాభాల కోసమే విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నాయి అని అన్నారు.ప్రైవేట్ స్కూల్ లు విద్యార్థులను ఆదాయ వనరులుగా మార్చి లక్షల రూపాయలు దండుకోవడం ఇప్పుడు పరిపాటిగా మారింది.వార్షిక ఫీజులు యూనిఫామ్,బుక్స్,ఇతర చార్జీలు పేరిట తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తున్నాయి.విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేటు స్కూల్ యజమాన్యాలకు ఇంకా తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వారు తెలిపారు.ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇది విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే దుర్మార్గ చర్య ప్రభుత్వం దీనిపై స్పందించకపోతే పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.తక్షణమే విద్యార్థులకు ఇబ్బంది పెట్టకుండా విద్యార్థులు హాల్ టికెట్లు విద్యార్థులకు ఇచ్చేయాలని కోరారు.విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేసే ప్రైవేటు స్కూల్ ఏదైతే ఉంటుందో ఆ యొక్క స్కూల్ గుర్తింపుని రద్దు చేసే దిశగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో నవీన్,వినేష్,ప్రకాష్,కళ్యాణ్,అజయ్,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రజలకు వివరిస్తున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**అక్షర విజేత ఎదులాపురం మున్సిపాలిటీ:**

జలగం నగర్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల రూపాయల వరకు(400000/-) ఆర్థిక సహాయం అందిస్తుందని భూక్యా సురేష్ నాయక్ ప్రజలకు వివరించారు.ఈ పథకం ద్వారా కనీసం 60 నుండి 80 శాతం వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ పథకం ద్వారా 75 రకాల ఉపాధి అంశాలకు సదుపాయం కల్పిస్తుందన్నారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందని తెలియ పరిచారు.ఈ పథకానికి కావాల్సిన పత్రాలు 1)ఆధార్ కార్డు 2)కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి(అన్ని కులాల వారికి) 3)ఆదాయ పత్రం 2024 నుంచి 2025 వరకు తప్పనిసరి 4)పాన్ కార్డు 5)పాస్ ఫోటో 6) లబ్ధి ధారుడి ఫోన్ నెంబర్ ముఖ్య సూచిక:-) ఒక రేషన్ కార్డు కుటుంబ సభ్యుల లో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ది:-17/3/2025 నుండి ధరకాస్తు చేసుకొనుటకు వెసులుబాటు కల్పించిందని అన్నారు.ఈ పథకం ధరకాస్తు చేసుకొనుటకు చివరి తేది 5/4/2025 వరకు ఉందన్నారు.జలగం నగర్ లోని పలు సమస్యలు ప్రజలు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి తేగా సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ



గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ప్రజలకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య, ఖాజా మియా,నాగయ్య, కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో పాలాభిషేకం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

అసెంబ్లీ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు 42 శాతం మరియు 31 సంవత్సరాల సమస్య ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా మల్యాల మండల కేంద్రంలో బ్లాక్ చౌరస్తా వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి, నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,వెలమ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి,బీసీ సెల్ అధ్యక్షుడు దిండు ప్రవీణ్,ఆగంతపు వంశీ,మారంపల్లి లక్ష్మణ్,డైరెక్టర్లు సాగర్,మల్లేశం,ఎండి ఇమామ్,ప్రకాష్ రెడ్డి,గంగాధర్,



రవి,లక్ష్మణ చారి,సంజీవ్,రామాంజనేయులు, పృథ్వీరాజ్,నాగభూషణం,హనుమంతు,మల్లయ్య,బుచ్చిరెడ్డి,నక్క అనిల్,అనిల్,సతీష్ రెడ్డి,వినయ్, మోహన్,నరసింహారెడ్డి,వెంకన్న,వెంకటేష్,రఫిక్ ఖాన్, శ్రీకాంత్,వెంకన్న,కిషన్ రెడ్డి,సురేష్,శ్రీనివాస్, అంజయ్య,నరసయ్య పలువురు పాల్గొన్నారు.



## మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న...

### -సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయ లక్ష్మి...



**అక్షర విజేత మునగాల**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా మునగాల మండలం నరసింహులగూడెం గ్రామంలో మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులర్పిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భారతదేశానికి సమాజ మార్పులలో మహిళల హక్కుల పరిరక్షణలో అగ్రగామిగానిలిచిన మన మల్లు స్వరాజ్యం సమాజానికి చేసిన సేవలకు అందరి మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారు చిన్నతనంలోనే ఆమెకు సమాజసేవ పట్ల నిబద్ధత ఏర్పడింది పేదల హక్కులు కాపాడటమే కాకుండా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అంతం వారు చేసిన ఉద్యమాలు నిర్వహించిన పోరాటాలు యువత కోసం చేసిన కార్యాలు మన అందరికీ మార్గదర్శకంగా నిలిచాయి ప్రతి మహిళా ప్రతి పేదవాడు సమాజంలో సమాన హక్కుల పొందాలని ఆమె ఎప్పటికప్పుడు చెప్పేవారు ఆమె చేసిన కృషి వల్ల ఈ సమాజంలో మార్పులు మొదలయ్యాయి మల్లు స్వరాజ్యం గారి పని పోరాటాలు మన వంతు బాధ్యతలు గుర్తుచేస్తాయి ఈరోజు ఆమెను స్మరించుకుంటూ ఆమె చూపిన మార్గంలో మనమందరము నడుచుకుంటూ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని ఆశిస్తున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో సాయమ్మ , రేణుకా , నాగమ్మ , మణెమ్మ , సునీత ఇంకా పలువురు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### -ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు



**అక్షర విజేత న్యూస్ మునగాల మార్చి 19/2025**

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఎంఈఓ పిడతల. వెంకటేశ్వర్లు అన్నారు.తాడువాయి తండలో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగాలంటే విద్యా బోధనలో మార్పు రావాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో తగు జాగ్రత్తలు వహించాలన్నారు. హాజరు పట్టీలను పరిశీలించారు .విద్యార్థులు చదువుతున్న తీరును ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. వారు రాస్తున్న నోటు పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నెమ్మాది.ఉపేందర్ అమరగాని. సరిత పాల్గొన్నారు

## దేవరకొండ హాస్పిటల్లో సి పి ఆర్ ద్వారా మనిషి ప్రాణాలను కాపాడిన డాక్టర్ విజయకుమార్ సన్మానించిన బిజెపి నాయకులు..



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

దేవరకొండ పట్టణంలో వినాయక హాస్పిటల్ కి చెందిన డాక్టర్ విజయకుమార్ క్లినికల్ కార్డియాలజిస్ట్ భారతీయ జనతా పార్టీ తరఫున శాలువాతో సత్కరించిన దేవరకొండ బిజెపి నాయకులు సోమవారం గుండెపోటుతో కుప్ప కూలిన వ్యక్తిని సిపిఆర్ చేసి ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడి ప్రముఖులచే ప్రశంసలు అందుకున్న డాక్టర్ విజయకుమార్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి నిత్యం రోగుల ఆరోగ్యం ప్రాణాలు సర్వంగ భావించి నిస్వార్థ సేవలు చేస్తున్న ప్రాణదాతలు సేవలు వెలకెట్టలేవని బిజెపి నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ మాట్లాడుతూ వాస్తవానికి దేవరకొండ పట్టణంలో వైద్య వృత్తి కత్తి మీద సాముల అయిందని వెనుకబడిన గిరిజన ప్రాంతంలో ఇలాంటి గొప్ప డాక్టర్లు ఉండడం మనందరి అదృష్టంగా భావించాలని అన్నారు కార్యక్రమంలో గుండాల అంజయ్య, జల్దా భాస్కర్, నారాయణదాసు చండీశ్వర్, గంజి హరి, వజ్ర కుమార్, చిత్రం ఉదయ్, రంజిత్ రెడ్డి,ఎర్ర బిక్షపతి, రాము నాయక్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా బట్టి అబద్ధాల చిట్టా.

**-బడ్జెట్ ప్రసంగమా ? రాజకీయ ప్రసంగమా ?**

**-అసెంబ్లీ సాక్షిగా అబద్దాల చిట్టా చదివారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

రాష్ట్ర బడ్జెట్ పై ఒక ప్రకటనలో విమర్శించిన మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.పదేళ్ల బీఆర్ఎస్ పాలనా వికాసాన్ని15 నెలల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం చేశారు .దక్షతతో, బాధ్యతగా హామీలు ఇచ్చాం, నెరవేర్చడం మాకు కష్టం కాదు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు ఒక్క ఏడాది నోరు కట్టుకుంటే అన్ని హామీలు నెరవేరుస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు ఒక మధ్యంతర బడ్జెట్ తో కలిపి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నది మూడో బడ్జెట్ అజ్ఞానం, అనుభవరాహిత్యం, అహంకారం వెరసి తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్న పాలన రెండేళ్ల పాలన పూర్తి కాక ముందే తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారు .. 2050 తెలంగాణ రైజింగ్ ప్రణాళిక తయారు చేస్తున్నాం అని చెప్పడం హాస్యాస్పదం.కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో జిల్లాలు, రెవిన్యూ డివిజన్లు, కొత్త మండలాల ఏర్పాటుతో పాలన వికేంద్రీకరించబడింది పదేళ్ల కేసీఆర్ పాలనలో విధ్వంసం మూలంగానే తెలంగాణ తలసరి ఆదాయంలో, తలసరి విద్యుత్ వినియోగంలో నంబర్ వన్ గా నిలిచిందా ? విద్యారంగం, వైద్యరంగంలో మార్పులు, ప్రాజెక్టుల నిర్మాణం, సాగునీటి సదుపాయం మూలంగా పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిచింది వాస్తవం కాదా ? పదేళ్లలో పచ్చబడ్డ తెలంగాణను ఎండబెట్టి చోద్యం చూస్తున్నది కాంగ్రెస్ అధ్బుతమైన మిషన్ భగీరథ పథకం అమలై ప్రజలు బిందెలు పట్టుకుని వెళ్లే పరిస్థితి లేకుండా మార్చిన తెలంగాణలో మళ్లీ నీటి ఎద్దడితో బిందెలు పట్టుకుని వెళ్లే మంచినీటి కటకట దుస్థితి తెచ్చింది కాంగ్రెస్ పల్లెప్రగతితో పల్లెలు, పట్టణ ప్రగతితో కళకళలాడిన పల్లెలు, పట్టణాలు నేడు పారిశుధ్యం లోపించి కంపుకొడుతున్నాయి హరితహారం మొక్కలు నీళ్లు పోసే దిక్కు లేక ఎండిపోతున్నాయి విశ్వవిద్యాలయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కర్ఫ్యూ పరిస్థితి తీసుకువచ్చింది పారిశుద్ధ కార్మికులు, అంగన్వాడీ, ఆశాలు, ప్రభుత్వ ఉద్యోగుల వరకు అన్ని వర్గాలను ఆశల పల్లకిలో ఊరేగించి అధం పాతాళానికి విసిరేసింది కాంగ్రెస్ రూ.2 లక్షల రుణమాఫీ అని రైతులకు ఆశ చూపి మోసం చేశారు ఎకరాకు ఏడాదికి రూ.15 వేల రైతుభరోసా అని చెప్పి 15 నెలల పాలనలో రెండు సార్లు ఎగ్గొట్టి రూ.12 వేలకు కుదించి కూడా కనీసం మూడు ఎకరాలు ఉన్న రైతులకు ఇవ్వలేదు వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు మొదలే పెట్టలేదు .. దానిని అమలు చేస్తున్నాం అని పచ్చి అబద్దాలు చెప్తున్నారు కౌలు రైతులకు కూడా ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని చెప్పి దాని ఊసెత్తడం లేదు సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ బోగస్ అని తేలిపోయింది .. అసలు రాష్ట్రంలో పంటల కొనుగోలు అన్నదే ప్రహసనంగా మారింది కాంగ్రెస్ 15 నెలల పాలన పాపం ఫలితంగా 450 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు విద్యారంగంలో కాంగ్రెస్ 15 నెలల పాలన విధ్వంసం రేపింది .. గురుకుల పాఠశాలలలో 50 మందికి పైగా విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కేసీఆర్ గారి పాలనలో పూర్తయిన పరీక్షల ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందించి మేమే ఇచ్చాం అని గొప్పలు చెప్పుకుంటున్నారు 15 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో వెలుగులు మాయమై చీకట్లు అలుముకున్నాయి కేవలం 15 నెలలలో రూ.లక్ష 58 వేల కోట్లు అప్పులు చేసి ఒక్క పథకం అమలు చేయలేదు .. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు బడ్జెట్ ప్రసంగం నిండా అన్నీ అబద్దాలే వండి వార్చారు ధ్వంసం, విధ్వంసమే కాంగ్రెస్ రచన .. నవ నిర్మాణాన్ని నరనరాన నింపుకుని పనిచేసిన కేసీఆర్ సర్కార్ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదు రాష్ట్ర బడ్జెట్ పై ఒక ప్రకటనలో విమర్శించిన మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

# పదవ తరగతి విద్యార్థులు ఆందోళన, భయం వీడి పరీక్షలు ప్రశాంతంగా రాయాలి





**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**

**-చదువుతో పాటు ప్రతి రోజు తగిన సమయం నిద్రపోతూ, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులు స్వీకరించాలి.**

**-ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు కృషి చేయాలి.**

**-తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్.**

**అక్షర విజేత తనికెళ్ల:**

ఆందోళన చెందకుండ, భయం వీడి 10వ తరగతి పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

బుధవారం కొణిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. 10వ తరగతి పరీక్షలను సులువుగా రాసేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,10వ తరగతి పరీక్షలకు విద్యార్థులంతా ప్రణాళిక ప్రకారం సిద్ధమవ్వాలని, ఎటువంటి భయం, ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. పరీక్షలు అంటే భయం ఉండవద్దని, మనం ఆందోళన చెందితే పరీక్ష హాల్ లో చదివింది కూడా మర్చిపోతామని అన్నారు.మనం ప్రశాంతంగా ఉంటే పరీక్షలను బాగా రాసే అవకాశం ఉంటుందని, చదువుతో పాటు విద్యార్థులు ప్రతి రోజూ నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత సమయం నిద్రపోవాలని, మన శరీరానికి అవసరమైన విశ్రాంతి అందిస్తే పరీక్ష హాల్ లో బాగా ఉత్సాహంగా పరీక్ష వ్రాయ గలుగుతామని అన్నారు.మనం సంవత్సరం పాటు చదివిన చదువు పరీక్షలో వచ్చే ఫలితాలపై ఆధారపడి ఉంటుందని, విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు. 10వ తరగతి తర్వాత మనం నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఉన్నత చదువులు చదివి జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మనం ఎదిగిన తర్వాత మరో 10 మందికి సహాయం చేయాలని, ఇతరుల ఎదుగుదలకు మనవంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం అదే పాఠశాలలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ తరగతి నిర్వహణ, విద్యార్థులు ఇంగ్లీషు మాట్లాడుతూ గ్రూప్ గా ప్రదర్శించిన ప్రదర్శలను తరగతి గదిలో పిల్లల మధ్యలో కూర్చొని కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్ల భాషలో కమ్యూనికేట్ చేయాల్సి వస్తుందని, ఆంగ్ల భాషపై మనకు పట్టు ఉంటే మన టాలెంట్, జ్ఞానాన్ని ఇతరులకు చెప్పేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. మన జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా ఆత్మ విశ్వాసంతో అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా తయారు చేయాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ కార్యక్రమం రూపోందించామని అన్నారు.గత 4 నెలల కాలంలో విద్యార్థులలో మంచి పురోగతి సాధించడం జరిగిందని అన్నారు. మనల్ని చూసి మరో 100 మంది ముందుకు వచ్చి చదువుకోవాలని ఆ స్థాయికి మనం ఎదగాలని అన్నారు. ఒక్క రోజులోనే ఏది సాధ్యం కాదని, రెగ్యులర్ గా చదివితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. మనకు ఆంగ్లం ఒక రోజులోనే రాదని, భయం, మొహమాటం లేకుండా ఇతరులతో మాట్లాడటం ప్రారంభించాలని, తప్పులను సరి చేసుకుంటూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల భాష నేర్చుకోవడానికి కేటాయించాలని కలెక్టర్ అన్నారు.అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు అవకాశాలు కల్పించాలని అన్నారు. అమ్మాయిలు ఉన్నత చదువులు చదవాలని, ఎట్టి పరిస్థితుల్లో చదువు మధ్యలో ఆపేయవద్దని అన్నారు.అనంతరం తనికెళ్ళ గ్రామ సెంటర్ ప్రధాన రహదారి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా అనాధ వృద్ధాశ్రమం లో అన్నదానం.

**అక్షర విజేత మునగాల:**

నేడు మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో. అనంతగిరి మండలం గోండ్రియాల గ్రామానికి చెందిన గంగూరి సంతోష్.తేజ దంపతుల కుమారుడు గుహాన్ష్ చౌదరి పుట్టిన రోజు సందర్భంగా. ఆశ్రమంలో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి తదుపరి పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా. దాత సంతోష్ మాట్లాడుతూ. మా బాబు పుట్టిన రోజు సందర్భంగా నేడు. ఇలా అనాథ వృద్ధుల మధ్యన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషం గా ఉందని. అలాగే గత 25 సంవత్సరాలు గా. ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ సేవలు మరువలేనివి అని. ముఖ్యంగా. ఈ ఆశ్రమం వెలుగులోకి రావడానికి. సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ క్రుషి అభినందనీయం అని. ఇక్కడ జరిగే ప్రతి కార్యక్రమాన్ని. ప్రతి ఒక్కరికి తెలిసేలా. వార్తలు రాస్తూ. ఆశ్రమం



అబివృద్ధి కి దోహద పడుతున్న. ఈ ప్రాంత. ఫ్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారానికి. ధన్యవాదాలు అని. ఇలా ప్రతి ఒక్కరు స్పందించి. ఈ ఆశ్రమానికి అండగా నిలిచి. ఆశ్రమ అబివృద్ధి కి సహకరించాలని అన్నారు. తదుపరి. సూర్యాపేట పట్టణానికి చెందిన. బోలగాని మల్లయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు బిక్షపతి ఉమ దంపతులు కమల హాస్పిటల్ వారు త్రిశక్తి వనితా గ్రూప్ సహకారంతో. ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైర్ బహూకరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో. సామాజిక



ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ముత్తవరపు రమేష్ త్రిశక్తి గ్రూప్ అధ్యక్షురాలు పసుపర్తి జ్యోతి కృష్ణ మూర్తి గుడుగుంట్ల విద్యాసాగర్ దంపతులు సీనియర్ సిటిజన్స్ నుంచి ఆరె రామకృష్ణ రెడ్డి. ముస్కుల గోవింద రెడ్డి ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# నర్సింహులపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐ.పి.ఎస్





**అక్షర విజేత నర్సింహులపేట**

మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండల పోలీస్ స్టేషన్ బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. మొదటగా స్టేషన్ ఆవరణ పరిసర ప్రాంతాలను, సిబ్బంది బసచేసే గదులను పరిశీలించి పరిశుభ్రత పై ఆరా తీశారు తర్వాత స్టేషన్ రికార్డులను పరిశీలించి, ప్రస్తుతం ఉన్న కేసుల విచారణ పురోగతిని, అడిగి తెలుసుకున్నారు. తదుపరి దర్యాప్తు వేగవంతం చేసేందుకు ప్రత్యేక కార్యచరణ ఉండాలని, ప్రతికేసును నిష్పక్షపాతంగా నాణ్యతతో దర్యాప్తు చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు సూచనలు ఇచ్చారు.ఆన్లైన్ బెట్టింగ్స్, సైబర్ క్రైమ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు,సైబర్ నేరాలపై అవగాహన అవసరం జిల్లాలో సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ముఖ్యంగా విద్యావంతులు ఎక్కువగా ఈ మోసాలకు గురవుతున్నారని ఎస్పీ సుధీర్ రా%శీ%నాథ్ కేకన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగ్స్, ఫేక్ లింక్స్, మోసపూరిత యాప్స్ ద్వారా యువత ఎక్కువగా నష్టపోతున్నారని, అందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, సోషల్ మీడియా వేదికగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు తీసుకోవాలి అని హెచ్చరించారు. సిబ్బందికి మార్గదర్శకాలు స్టేషన్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు 24/7 అందుబాటులో ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని చెప్పారు. స్వయంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్, తొర్రూర్ సీఐ గణేష్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సైబర్ క్రైమ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల తరగతి గదుల పరిశీలన

**అక్షర విజేత నర్సింహులపేట**

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 21 -3 -2025 నుండి జరగబోయే పదో తరగతి పరీక్షల నిర్వహణ కొరకు, బుధవారం రోజున తహశీల్దార్ నాగరాజు పాఠశాలలోని తరగతి గదులు, టేబుల్స్, ఫ్యాన్లు, సీసీ కెమెరాల పనితీరు, విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరా, టాయిలెట్స్ మొదలగు విషయాలపై పరిశీలించడం జరిగింది. విద్యార్థులు నిర్ణీత కాలంలో హాల్ టికెట్ తో పరీక్ష సెంటర్ కు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు





# డబుల్ బెడ్రూం'లలో మండల జర్నలిస్టులకు ప్రాధాన్యం

**-టీడబ్ల్యూజేఎఫ్ వినతితో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ**
**-ఇండ్ల స్థలాలు లేని చోట 'బెడ్రూంలు' ఇచ్చేందుకు కృషి**
**-మంచి సూచనని ఫెడరేషన్ నేతలకు కలెక్టర్ అభినందనలు**
**-నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్.**
**-కలెక్టరేట్ మీసేవ కేంద్రం ద్వారా అప్లికేషన్స్ : అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి.**



**అక్షర విజేత ఖమ్మం:**

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్మించి ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూంలను ఆయా మండలాల్లోని జర్నలిస్టులకు కేటాయించాల్సిందిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) చేసిన విజ్ఞప్తికి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సానుకూలంగా స్పందించారు. మంచి సూచన చేశారంటూ ఫెడరేషన్ నేతలను అభినందించారు. కొణిజర్ల మండలం తనికెళ్ల ఉన్నత పాఠశాల సందర్శనకు బుధవారం వెళ్లిన కలెక్టర్ ను టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు. మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరు కూడా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారే కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరారు. మండలాల్లో ఇండ్ల స్థలాలు అందుబాటులో ఉంటే వాటిని కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంలను జర్నలిస్టులకు కేటాయించాలని విజ్ఞప్తి చేయడంతో కలెక్టర్ స్పందించారు. చాలా మంచి సూచన.. కచ్చితంగా ఈ దిశగా ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని వివిధ మండలాల్లో అందుబాటులో ఉన్న డబుల్ బెడ్రూంల వివరాలను కలెక్టర్ కు వినతిపత్రంతో పాటు సమర్పించడంతో ఇండ్ల స్థలాలు అందుబాటులో లేని చోట డబుల్ బెడ్రూంల కేటాయింపుల్లో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాకు 8,956 ఇండ్లు మంజూరు అయ్యాయని, 7,229 టెండర్ల కేటాయింపు కాగా 6,107 నిర్మాణాలు పూర్తయ్యాయని, 5,581 ఇండ్లు కేటాయించగా... ఇంకా 655 నిర్మాణ దశలో ఉన్నాయని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు వివరించారు. వీటితో పాటు నిర్మాణం పూర్తయిన 526 ఇండ్లు, 467 టెండర్లు పూర్తయి ఇండ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉందని వీటన్నింటిలోనూ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరడంతో కలెక్టర్ అంగీకరించారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

**నేటి నుంచి జర్నలిస్టుల కోసం రేషన్ కార్డుల డ్రైవ్**

టీడబ్ల్యూజేఎఫ్ నేతల విజ్ఞప్తి మేరకు గురువారం నుంచి జర్నలిస్టుల రేషన్ కార్డుల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పిన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కలెక్టరేట్ లో బుధవారం తనను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ ఐడీవోసీ (కలెక్టరేట్) మీసేవ కేంద్రం ద్వారా జర్నలిస్టులు గురు, శుక్ర, శనివారాల్లో అప్లికేషన్ చేసుకుంటే వెంటనే ఆ దరఖాస్తులను పరిశీలించి రేషన్ కార్డు ఇచ్చేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఆన్ లైన్ అయిన వెంటనే తహశీల్దారు, డీఎస్ వో జాప్యం లేకుండా అప్రూవ్ చేసేలా చూస్తామన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు తిరిగి అప్లికేషన్ చేయాల్సిన అవసరం లేదని సూచించారు. మీ సేవ కేంద్రాల అక్ నాలెడ్జ్మెంట్ తీసుకు వస్తే వెంటనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. చేర్పులు, మార్పుల వంటివి ఉంటే కూడా అప్లికేషన్ చేసుకోవచ్చని సంబంధిత చర్యలనూ వెంటనే చేపడుతామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ ను కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, సీవీఆర్ శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, కూరాకుల గోపీ, మానుకొండ రవికిరణ్, స్వేచ్ఛ సాగర్, సుభాన్, మధుసూదన్, పీటీఐ నాగేశ్వరరావు, ఉపేందర్, అర్షద్, కిరణ్, గణేష్, రవి, శరత్ తదితరులు ఉన్నారు.

# భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతారామ కళ్యాణ తలంబ్రాలు

## -వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:**

తెలంగాణ ఆర్టీసీ వరంగల్ టూ డిపో లాజిస్టిక్ ద్వారా భక్తుల ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్టు

బుధవారం రోజున వరంగల్ -2 డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు.భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు ములుగు బస్టాండ్ కార్గో లాజిస్టిక్స్ ఆఫీస్ నందు, బస్టాండ్ కంట్రోలర్ మోహన్ 90596 62555 వద్ద నెంబరు బుక్ చేసుకుని 151/- యొక్క రూపాయలు చెల్లించి, బుకింగ్ రసీదు తీసుకోగలరని తెలిపారు శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదా అవకాశాన్ని వినియోగించు కొని శ్రీరాముని ఆశీస్సులు పొందగలరని తెలిపినారు. తలంబ్రాలు బుకింగ్ కొరకు ఈ క్రింది నెంబర్ మోహన్ 90596 62555 నంబర్ ని సంప్రదించగలరని వరంగల్ 2 డిపో మేనేజర్ తెలిపారు.

# మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో మాతలకు భోజనాలు ఏర్పాటు...



**అక్షరవిజేత, దేవరకొండ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సభ్యురాలు యం.జి కరుణ రిటైర్డ్ ప్రిన్సిపాల్ తన 70వ పుట్టినరోజు సందర్భంగా దేవరకొండ మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమంలో మాతలకు పండ్లు పంచి భోజనాలు ఏర్పాటు చేసినారు అని కార్యదర్శి అంకం చంద్రమౌళి తెలియజేసినారు. ఈ సందర్భంగా దాత కరుణ మాట్లాడుతూ మా కార్యదర్శి చంద్రమౌళినాకు ఈ అవకాశం కల్పించినందులకు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఆశ్రమం అధ్యక్షురాలు మాధవరెడ్డి సంధ్యరెడ్డి పెన్షనర్స్ సంఘం వారు వారి పుట్టినరోజు, పెండ్లిరోజుల సందర్భంగా మా మాతలకు భోజనాలు మరియు కావలసి వస్తూ సామాగ్రి అందజేస్తున్నారు అని సంతోషం వ్యక్తపరిచినారు. వృద్ధమాతలు దాత శతమానం భవతి అని దీవించినారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కేర్ టేకర్ జానకి, పెన్షనర్ బొల్లెద్దు లక్ష్మయ్య,కర్నాటి సత్యనారాయణ, వనం బుచ్చయ్య, ముసిని వీరయ్య తదితరులు పాలుగోన్నారు.

# ఆంజనేయ స్వామికి మొక్కు చెల్లించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి






**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని బుధవారం ఎమ్మెల్సీ చిన్నామైల్ అంజి రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు అంజన్న సన్నిధిలో ఎన్నికల్లో విజయం కోసం కట్టిన ముడుపును విప్పి మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు అర్చకులు అంజిరెడ్డికి వేదోచ్చరణ తో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.అంజి రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయస్వామి దయ వల్లనే నేను గెలిచానని.ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.మండలంలోని పట్టభద్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు,జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం,నాయకులు భోగ ప్రవీణ్, సంగేని రవికిల్లిటి రమేష్,బొట్ల ప్రసాద్,పిల్లి రాజశేఖర్, కట్కం హర్షవర్ధన్,సమ మహిపాల్ రెడ్డి,పోనుగోటి గౌతం,కోల వంశీ,గడ్డం చిన్న మల్లేశం,కుక్కేర మల్లేశం యాదవ్,రంజిత్,ముత్యాల మధు,నీలం రవి, ఆనందం,రాజ్ కుమార్,హరీష్,పన్నటి మల్లేశం, వినోద్,మౌనిక్,అనిల్,చందు,పొన్నం సాయికుమార్, నాగరాజు,మధు,గంగాధర్,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేత



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**

కాగజ్ నగర్ మండలం ఈస్గాం పోలీస్ స్టేషన్ పరిధిలోని గన్నారంలో గల టీటీడబ్ల్యూయూఆర్జేసీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం ఈస్గాం ఎస్ఐ మహేందర్ పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలను ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా రాయాలని సూచించారు. 105 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, వాటర్ బాటిల్స్, 315 పెన్స్ అందించారు.

# ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం రీజినల్ విస్తృతస్థాయి జనరల్ బాడీసమావేశం







## -మేనిఫేస్టోలో పెట్టిన సమస్యలు పరిష్కరించాలి మరియు రిటైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు టి.బి.ఇ.ఎల్ డబ్బులు చెల్లించాలి

## - 2017 వేతన సవరణ ఫిక్షేషన్ చేసి అరియర్స్ చెల్లించాలి. కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి

అక్షర విజేత ఖమ్మం:

ఆర్టీసీ స్టాఫ్%ర% వర్కర్స్ యూనియన్ ఖమ్మం రీజినల్ విస్తృత జనరల్ బాడి సమావేశం ఖమ్మం రీజినల్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో డా:సంజీవ రెడ్డి భవన్ ఖమ్మంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి పాల్గొని కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు అయిన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టిన కార్మిక సంఘాల పునరుద్దరణ అంశాన్ని ఇప్పటి వరకు అమలు చేయక పోవడాన్ని కార్మికులు జీర్ణించుకోలేక పోతున్నారు ఒక్కరుపాయి ఖర్చు లేని కార్మిక సంఘాలను వెంటనే పునరుద్దరించాలి,ఆర్టీసీసీ ప్రభుత్వంలో విలీనం పక్రియ పూర్తి చేయాలి.అపాయింటెడ్ డే ప్రకటించాలి 2021వేతన సవరణ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఫిక్షేషన్ చేసి మాస్టర్ స్కేల్ అమలు చేయాలి.వేతన సవరణ జాప్యం అవుతున్నందున ఐర్ ప్రకటించాలి ఎప్రిల్ 2022 నుండి రిటైర్ అయిన కార్మికులు హైయ్యర్ ఫెన్షన్ గురించి ఈపీఎఫ్ఓ నుండి డిమాండ్ నోటీస్ వచ్చిన చాల మంది కార్మికులు ఈపీఎఫ్ఓ కు డబ్బులు కట్టలేక పోవడం వలన జీవితాంతం నష్ట పోవలసిన పరిస్థతులలో ఉన్నారు. కాబట్టి రిటైర్ అయిన వారికి టి.బి.ఇ.ఎల్ డబ్బులు వెంటనే చెల్లించాలి.మరియు 1-4-2017 నుండి ఎప్రిల్ 2024 వరకు రిటైర్ అయిన వారికి వెంటనే ఫిక్షేషన్ చేసి అరియర్స్ డబ్బులు చెల్లించాలి. కారుణ్య నియామాకాల ద్వార రెగ్యులర్ ప్రాతిపాధికన ఉద్యోగాలు ఇవ్వాలి.కన్సాలిడేటెడ్ పై పనిచేస్తున్న అందరిని వెంటనే రెగ్యులర్ చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. 2019 సమ్మె కాలంలో పెట్టిన పోలీస్ కేసులను ఎత్తివేయాలి. 2017 వేతన సవరణకు సంబంధిచి అలవెన్స్ లను పెంచాలి,వేతన సవరణ అరియర్స్ లెక్కలు చేసి 5 సంవత్సరాల కాలపరితికి వడ్డితో సహా చెల్లించాలి. హైకోర్ట్ ఆదేశాల ప్రకారం ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరపాలి.సీసీఎస్ కు పాలక మండలి ఎన్నికలు జరపాలి.కార్మికుల పై పనిభారాలు తగ్గించాలి,ఎంవి యా క్ట్ ను కాలదన్ని 14 నుండి 16 గంటలకు పెంచిన పనిభారాలను తగ్గించాలి.కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేసి విద్యుత్ బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేసినచో ఆర్టీసీలకు సబ్సీడీ,రాయితీలను ఇవ్వాలి,విద్యుత్ బస్సుల వలన ఏ ఒక్కరి ఉద్యోగం పోకుండ చర్యలు తీసుకుని విద్యుత్ బస్సులను ఆర్టీసీ డ్రైవర్లతో నడపాలి, ఆర్టీసీ గ్యారేజి సిబ్బందితో మెయింటనెన్స్ చేయించాలి,ఆర్టీసీలో ఔట్ సోర్సిగ్ నియామాకాలను రద్దు చేయాలి,అన్ని క్యాటగిరిలలో రెగ్యులర్ నియామాకాలు చేపట్టాలి,మహీళా సమాఖ్య ( ఎం.ఎం.ఎస్)ల ద్వార 15% వడ్డికి ఫైనాన్స్ చేస్తున్నారు. బ్యాంక్ లకన్న అదనంగా చెల్లిస్తున్న 4% వడ్డి బారాన్ని ప్రభుత్వమే సబ్సిడిగా ఇవ్వాలి. మొత్తం ఈఎంఐ లు చెల్లించిన తర్వాత ఆ బస్సులపై సర్వ హాక్కులు ఆర్టీసీకే ఉండే విధంగా చూడాలని ప్రభుత్వానికి అప్పిల్ చేసారు కొత్త సీతారాములు అధ్యక్షులు ఐఎన్టీయుసీ ఖమ్మం జిల్లా మాట్లాడుతూ ఆర్టీసి కార్మికులకు సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయుసి జిల్లా కమిటీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. జి.అబ్రహాం వైస్ చైర్మన్ మాట్లాడుతూ 25-3-2025 నాడు డా:సంజీవ రెడ్డి జాతీయ అధ్యక్షులు ఐఎన్టీయుసి అధ్యక్షతన జరపాలనుకున్న రాష్ట్ర విస్తృత స్థాయి జనరల్ బాడి సమావేశం అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున వాయిదా వేయడం జరిగింది. సమావేశ తేదీనీ తర్వాత ప్రకటించడం జరుగుతుంది. ఆ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. బి.హాన్మంత్ రావు రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాట్లాడుతు ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం ఆర్టీసీ కార్మకుల సమస్యలు పరిష్కరించనిచో విస్తృత స్థాయి జనరల్ బాడి మీటింగ్ లో ప్రత్యక్ష ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ప్రకటించారు. ఈ సమావేశ%శీ ఎన్.రామక్రిష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కె.మనోహార్. ఎస్.ఎస్.రావు రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు.గడ్డం శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,నరేష్ నాయుడు ఐఎన్టీయుసి ఖమ్మం పట్టణ అధ్యక్షులతో పాటు ఉపేందర్ రెధి ఖమ్మం డిపో సెక్రటరీ,వి.ఎన్.రావు బద్రాచలం డిపో కార్యదర్శి,సతీస్ కుమార్ సత్తుపల్లి డిపో సెక్రటరీ, యం.ఎన్.రావు మధిర డిపో కార్యదర్శి.పి.అనూష ఖమ్మం లేడి రిప్రజెంటేషన్,ఏ.వెంకటీ.యం.నాగభూషనం,ఎస్.కె.పాష,వీరబద్ర రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు .

## రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించనున్న తెలంగాణ ప్రభుత్వం

### - మునగాల మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి



అక్షర విజేత మునగాల

తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు.. సీఎం రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రతి ఒక్క లబ్ధిదారునికి స్వయం ఉపాధి కల్పించడం తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి గారు తెలిపారు .మార్చి 17 నుంచి ఈ పథకానికి సంబంధించి.. ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. రాజీవ్ యువ వికాసం పథకంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. పథకం విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత యువతకు భారీగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చామని స్పష్టం చేశారు భట్టి.

**రూ.6 వేల కోట్ల నిధులు..**

రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించేందుకు రూ.6 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చుచేయాలని.. రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఎస్సీ ఆర్థిక సహకార సంస్థ దాదాపు రూ.1200 కోట్లు, గిరిజన ఆర్థిక సహకార సంస్థ రూ.360 కోట్లతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించాయి. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల పరిధిలో కూడా ప్రత్యేక అభివృద్ధి నిధులు భారీగా ఉన్నాయి. దీంతో ఎక్కువ సంఖ్యలో లబ్ధిదారులకు స్వయం ఉపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**బీసీలకే ఎక్కువ..**

ఇటు బీసీల్లో ఎక్కువ మందికి లబ్ది చేకూర్చేలా బీసీ కార్పొరేషన్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. తొలి ఏడాది 1.5 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలని రేవంత్ రెడ్డి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బడ్జెట్‌లో కేటాయించిన రూ.2 వేల కోట్లు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులను ఆమోదించే అవకాశాలు ఉన్నాయి.



**3 కేటగిరీలుగా..**

ఈ పథకం కింద లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు యూనిట్ల విలువ ఆధారంగా రుణాలను 3 క్యాటగిరీలుగా విభజించారు. క్యాటగిరీ-1 కింద రూ.లక్ష వరకు రుణం అందిస్తారు. అందులో 80 శాతం రాయితీ ఉంటుంది. క్యాటగిరీ-2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తారు. అందులో 70 శాతం రాయితీ కల్పిస్తారు. క్యాటగిరీ-3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేయనున్నారు. అందులో 60 శాతం రాయితీ లభిస్తుంది.

## డ్యూటీలో పొగత్రాగుతాను ప్రశ్నించిన "మాచన".

### -క్షమాపణ చెప్పిన బస్ భవన్ డ్రైవర్ పై విచారణకు ఆదేశం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్ కు ఆర్టీసీ బస్ లో చేదు అనుభవం ఎదురైంది. బస్ నడుపుతూ దమ్ము కొట్టవద్దు అని డ్రైవర్ ను మందలించినందుకు రఘునందన్ పట్ల ఆ డ్రైవర్ అమర్యాదగా అనుచితంగా ప్రవర్తించాడు. ఈ ఉదంతం బుధవారం ఇబ్రహీంపట్నం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్ ఎమ్.జి.బి.ఎస్ నుంచి మార్కాపురం వెళ్తున్న బస్ టి.ఎస్ 09 జడ్ 7919 ను ఇబ్రహీంపట్నంలో ఎక్కారు. హైదరాబాద్ 1 డిపోకు చెందిన ఆ ఆర్టీసీ బస్ కొద్ది దూరం వెళ్ళగానే డ్రైవర్ సిగరెట్ తాగుతున్నాడు అన్న విషయం రఘునందన్ గమనించాడు. మీరు డ్యూటీలో ఉండగా సిగరెట్ తాగడం పద్ధతి కాదు అని రఘునందన్ హెచ్చరించారు. ఇందుకు బదులుగా డ్రైవర్, కటువుగా, కర్కశంగా సమాధానం ఇస్తూ నువ్వటు పక్కకు పోయి కూర్చో అని గదమాయించి చెప్పాడు.డ్యూటిలో ఉన్న డ్రైవర్ తప్పు చేయడమే గాక, మందలించిన తన పట్ల దురుసు గా ప్రవర్తిస్తున్నాడని గ్రహించిన రఘునందన్ డ్రైవర్ సిగరెట్ తాగుతున్న ఫోటో తీయడానికి ప్రయత్నించాడు. దీంతో తనను సిగరెట్ తాగుతున్నపుడు ఫోటో తీస్తున్న సంగతి గమనించిన డ్రైవర్ ఏయ్..ఏమ్ చేస్తున్నావ్.."నువ్వో వేస్ట గానివి" అని అగౌరపరిచాడు. అనుచితంగా మాట్లాడాడు. అనవసరంగా నిన్ను ఎక్కించుకున్నా అసలు ఆపేదేలేకుడే అంటూ తన వద్ద ఉన్న అగ్గి పెట్టెను విసురుగా పారేశాడు. జరిగిన ఉదంతాన్ని ఆర్టీసీ అధికారులకు ఎక్స్(ట్విట్టర్) ద్వారా రఘునందన్ ఆర్టీసికి తెలియపరిచాడు. సదరు డ్రైవర్ పై దయచేసి చర్య తీసుకోవాలని ఆర్టీసీ ఎండితో పాటు హైదరాబాద్ 1 డిపో అధికారులను కోరారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ, జరిగిన ఉదంతంపై విచారణ జరిపి డ్రైవర్ పై చర్య తీసుకోవాలని హైదరాబాద్ 1 డిపో అధికారులను ఆదేశించారు. జరిగిన సంఘటన పట్ల "సారి" చెప్పారు. మీకు కలిగిన అసౌకర్యానికి క్షంతవ్యులం అని రఘునందన్ కు క్షమాపణ చెప్పారు.

## పీజీ ఫలితాలలో తెలంగాణ టాపర్ గా సామంతుల కావ్య

అక్షర విజేత
కాగజ్ నగర్ ప్రతినిధి



కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో నివసిస్తున్న సామంతుల శ్రీనివాస్, రాణీ దంపతుల రెండవ కుమార్తె అయిన సామంతుల కావ్య ఈ సంవత్సరం విడుదలైన పీజీ ఫలితాలలో ఎండీ అనస్థీషియాలో 622 మార్కులు సాధించి తెలంగాణ టాపర్ గా నిలిచింది. గాంధీ మెడికల్ కాలేజ్ లో పీజీ పూర్తి చేసింది. కాగా తండ్రి శ్రీనివాస్ ఆర్టీసీలో ఉద్యోగం చేస్తుండగా, తల్లి రాణి గృహిణి. తెలంగాణ టాపర్ గా నిలిచిన కావ్యకు పలువురు అభినందనలు తెలిపారు.

# శ్రీ ధర్మశాస్థా అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో భాగంగా 9వ రోజు కార్యక్రమాలు





అక్షర విజేత ఖమ్మం:

పదవ డివిజన్ చైతన్య నగర్ ఎన్ టి ఆర్ బైపాస్ రోడ్డు నందు నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్తా (అయ్యప్ప స్వామి ) దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు బుధవారం ఉదయం ఐదున్నర గంటలకు అయ్యప్ప స్వామి దేవాలయం తలుపులు తెరిచి భక్తులకు నిర్మాల్య దర్శనం అందించారు. అనంతరం మహాగణపతి హెూమం, ఉష పూజ, అర్ధ సహస్ర కలశాభిషేకం, హెూమ కలశాభిషేకములు, ధ్వజస్తంభము మరియు పదినెట్టాంబదులకు ప్రాణ ప్రతిష్ట మహెూత్సవము, కడుత్త స్వామి కరుప్ప స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టా మహెూత్సవము ఆలయంలోని అయ్యప్ప స్వామి వారి ప్రధాన దేవాలయము మరియు ఉపదేవాలయంల శిఖరములపై ప్రతిష్టించిన కలశాలకు కుంబాభిషేకం, పదునెట్టాంబడి పై పడి పూజా కార్యక్రమం తంత్రివర్యులు బ్రహ్మశ్రీ తక్కే కోరమంగళం దామోదరన్ నంబూద్రి మరియు పూజ్య గురుదేవులు పాతదిల్లం నారాయణ మూర్తి గారు చేతుల మీద నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ మేకల హనుమంతరావు తెలిపారు. సాయంత్రం స్థల శుద్ధి, వాస్తు బలి, వాస్తు హెూమం, రక్షోగ్న హెూమం, వాస్తు కలశం, అస్త్ర కలశ పూజ, ప్రసాద పూజ, అంకుర పూజ, ఆర్తాల పూజ అయ్యప్ప స్వామి పూజ మరియు సుదర్శన హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పదవ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమా సతీష్ సభ్యులు అట్లూరి మధు, డాక్టర్ టి.వి పుల్లంరాజు, సరిపుడి నాగేశ్వరరావు, వేజెండ్ల రవీంద్రబాబు, వెంపటి సత్యనారాయణ, కుమార్ కుంట్ల శ్రీనివాసరావు, పొన్నం వీర వసంత కుమార్, దేవ భక్తుని కిషోర్, ఆలస్యం నారాయణరావు, గుర్రాల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు హిందూ సాంప్రదాయ పద్ధతులలో ఆనందోత్సాహాల మధ్య పాల్గొంటున్నారు.

# ములుగులో మ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి పాలాభిషేకం

## -స్వీట్లు పంపిణీ చేసి, బాణ సంచాలు పేల్చి,సంబరాలు చేసుకున్న ములుగు జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు.

## -అమరులకు ఎస్సీ వర్గీకరణ పోరాటం అంకితం.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:





ములుగు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాంబాబు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన 9 రోజు నిరసన దీక్షను విరమిస్తూ,జాతి అధినేతకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇరుగు పైడి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, ఎంఎస్పి పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగ మాట్లాడుతూ, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా, 30 ఏళ్ల పోరాటము అమరుల త్యాగ ఫలితమని,దండోరా ఉద్యమాన్ని 30 ఏళ్ల పాటు దేశంలోనే అతిపెద్ద సోషల్ మూమెంట్ నడిపి చరిత్ర సృష్టించి అణగారిన పీడిత, తాడిత వర్గాల పక్షాన నిలబడి మాదిగ జాతి వెయ్యిళ్లు మరిచిపోలే నటువంటి చరిత్ర కలిగినటు వంటి వీర విజేత ఎస్సి వర్గీకరణ సాధించిన రథసారథి జాతి ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచిన మహనీయుడు మందకృష్ణ మాదిగ సంకల్పమే విజయం సాధించిందనీ అన్నారు. సెల్యూట్ జయహెూ మందకృష్ణ మాదిగ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎమ్మెస్పీ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, వీహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకులు కొడారి సాంబయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ ములుగు మండల అధ్యక్షులు కోతి కార్తీక్ మాదిగ, ఎమ్మెస్పీ పార్టీ మండల అధ్యక్షులు దూడపాక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తోకల రాంబాబు మాదిగ, రొంటాల బిక్షపతి మాదిగ, కలువాల శ్రీనివాస్ మాదిగ, పెంద్యాల సుందరం మాదిగ, కడారి కిరణ్ మాదిగ, కాకి రవిపాల్ మాదిగ, మేకల సురేష్ మాదిగ, మేకల రాజేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై చిల్లర ప్రకటనలు తగదు.

**-పైలట్ గ్రామంలో పరుగులు పెడుతున్న అభివృద్ధి**
**-నాలుగు గోడల మధ్య ఉండి విమర్శలు చేయడం కాదు**
**-క్షేత్రస్థాయిలో పర్యటించి నిజానిజాలు తెలుసుకుంటే మంచిది**
**-వెంకట్రావుపల్లె ఇందిరమ్మ ఇళ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం**



అక్షర విజేత వర్ధన్నపేట

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉరికో ఇళ్లు కూడా కట్టని పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏడాది పాలన లోపే రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో ప్రారంభిస్తే ఓర్వలేక పిచ్చి కూతలు కూయడం సిగ్గుచేటని ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రావెపల్లె గ్రామంలో ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పనులను మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఒక్కటి అమలు చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నదని అన్నారు.గత ప్రభుత్వం పాలనలో పార్టీ ప్రతిపాదికన జరిగిన విధంగా లబ్దిదారుల ఎంపిక చేయకుండా గ్రామంలో అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా చేసి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకున్న విషయాన్ని ప్రతిపక్షాలు మరిచిపోయి విమర్శలు చేయడం తగదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా మండలంలో పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న వెంకట్రావుపల్లి గ్రామంలో మొత్తం 25 ఇండ్లు మంజూరు కాగా అందులో ఇప్పటికే 12 మంది లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారని మిగతా 13 మంది త్వరలో వారు నిర్ణయించుకున్న ముహుర్తానాకి పనులు ప్రారంభిచుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు వెంకటయ్య తెలిపారు.అంతే కాకుండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఉపాధి హామీ కూలీలకు ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా గ్రామంలో అర్హులైన 20 మంది లబ్దిదారులను ఎంపిక చేసి ఇప్పటికే వారి ఖాతాల్లో మొదటి దఫా నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో రేషన్ కార్డుల అంశంలో నమోదు చేసిన ప్రతి ఒక్కరికి అర్హత సర్టిఫికెట్లు జారీ అయ్యాయని అయితే ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో కార్డులో జారీలో కొంత ఆలస్యం జరిగిందని అన్నారు.అయితే ఈ అంశాన్ని గత 10 ఏడ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు, ఆ పార్టీ పత్రిక చిల్లర విమర్శలు చేయడం తగదని అన్నారు. సామాన్యులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకొనే, క్రమంలో పని చేస్తున్న క్రమంలో ఓర్వలేక ప్రజలను తప్పుదారి పట్టించే క్రమంలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తూ కుట్ర రాజకీయాలకు పూనుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైన పేర్కొన్న అంశాల్లో ప్రతిపక్షాలకు ఎలాంటి అనుమానాలు,ఆపోహలు ఉన్నా గ్రామంలోకి వచ్చి స్వయంగా తెలుసుకుని విమర్శలు చేస్తే బాగుంటుందని అవసరమైతే అధికారిక వివరాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నామని యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పోశాల వెంకన్న, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ నాయకులు తూళ్ల రవి, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపెల్లి శ్రీనివాస్, ఇల్లంద రాజరాజేశ్వర స్వామి ఆలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు , గుంటి కుమారస్వామి, మరుపట్ల సాయికుమార్,గొలుసుల మహేందర్,చిన్నాల దేవేందర్,బండ సరిత, గొట్టం చిరంజీవి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధి రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి.

**-ప్రజా ఆమోద బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కాంగ్రెస్ సర్కార్.**
**-ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆమోద బడ్జెట్ గా ఉందని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ. 3,04,965 కోట్లు ప్రజా బడ్జెట్ ను బుధవారం రేవంత్ సర్కార్ అసెంబ్లీలో ప్రవేశపెట్టింది.రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క రూపొందించిన బడ్జెట్ అన్ని రంగాలకు ఆమోదయోగ్యంగా ఉందని,అన్ని రంగాలను త్వరితగతిన అభివృద్ధిపరిచేందుకు ఈ బడ్జెట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వ్యవసాయ రంగం, నీటిపారుదుల రంగం, గ్రామీణ అభివృద్ధి రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించడం హర్షనీయమన్నారు.వ్యవసాయ శాఖకు 24,439.పశు సంవర్ధక శాఖకు 1,674 కోట్లు.పౌరసరఫరాల శాఖకు 5,734 కోట్లు.విద్యాశాఖకు 23,108 కోట్లు.కార్మిక ఉపాధికల్పనకు 900 కోట్లు.పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి 31,605 కోట్లు.మహిళా శిశు సంక్షేమం కు 2,862 కోట్లు.షెడ్యూల్ కులాల సంక్షేమం కు 40,234 కోట్లు.షెడ్యూల్ తెగలకు 17,169 కోట్లు.వెనుకబడిన తరగతుల శాఖకు 11,405 కోట్లు.చేనేత రంగానికి 371 కోట్లు.మైనారిటీ సంక్షేమం కు 3,591 కోట్లు.పరిశ్రమల శాఖకు 3,527 కోట్లు.ఐటీ శాఖ కు 774 కోట్లు.విద్యుత్ శాఖకు 21,221 కోట్లు.వైద్య ఆరోగ్య శాఖకు 12,393 కోట్లు.మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖకు 17,677 కోట్లు.నీటిపారుదల శాఖకు 23,373 కోట్లు.హెూం శాఖకు 10,188 కోట్లు.దేవాదాయ శాఖకు 190 కోట్లు.అడవులు పర్యావరణ శాఖకు 1,023 కోట్లు.క్రీడాశాఖకు 465 కోట్లు.పర్యాటకశాఖకు 775 కోట్లు.రోడ్లు భవనాలు శాఖకు 5,907 కోట్లు.కేటాయిస్తూ బడ్జెట్ను ప్రవేశపెట్టడం హర్షించదగిన విషయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు

## 90 ఏళ్ల కల నెరవేరింది




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణంలో సిర్పూర్ అసెంబ్లీ ఇన్ ఛార్ట్ రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ కు ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. 90 సంవత్సరాల కల నెరవేరిందని పేర్కొన్నారు. కులగణన పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల్ దేవయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం

# (పుట్టినరోజున ఒక మొక్క నాటిన విద్యార్థి )



అక్షర విజేత అదిలాబాద్ టౌన్ :

జైనథ్, సాత్నల మండలంలోని జామిని గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కినక ధనుష్ పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు కినక రేష్మ నరేష్ తో కలిసి పాఠశాల ఆవరణలో పది మొక్కలు నాటినారు. ఎండ తీవ్రత దృష్ట్యా మొక్కలు ఎండి పోకుండా వేసవి సెలవుల్లో కూడా మొక్కలకు తమ్ముడు మనీష్ తో కలిసి నీళ్లు పోస్తాను అని ప్రతిజ్ఞ చేశారు.ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాడగిరి శరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల పుట్టినరోజు పురస్కరించుకొని పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు చేయడం శుభ శుచికం అని అన్నారు. చిన్నప్పటి నుండి పిల్లలకు మొక్కల విలువ తెలియజేయాలనీ అన్నారు. పుట్టినరోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా మూడు వేల విలువైన మొక్కలు తెచ్చి పాఠశాల ఆవరణలో పిల్లలతో కలిసి నాటడం తల్లిదండ్రులు రేష్మ, నరేష్ లు అభినందనీయులని అన్నారు. ఇప్పుడు నాటిన మొక్కలు భవిష్యత్తులో నీడను, పువ్వులను, ఫలాలను అందిస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ దేవుబాయి, ఉపాధ్యాయులు జ్యోతి, జయశ్రీ, లక్ష్మణ్, దుస గంగన్న, పెంటపర్తి ఊశన్న,మూనాహిద్, ఆనుసూయ, పోచ్చిరాం గ్రామస్తులు ఇందు, యశోద, హీరబాయి, మారుతీ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన కాంప్లెక్స్ హెచ్ఎం



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ మండలంలోని ఈస్గామ్ ఎంపీయూపీఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ సెంటర్ ను ఆరెగూడ కాంప్లెక్స్ హెచ్ఎం పర్స చంద్రశేఖర్ సందర్శించారు. విద్యార్థులకు జనరేషన్ కోసం విద్యార్థుల ఆధార్ ఆప్డేట్ చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేసిన ఆయన విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు తెలిపారు.

## ప్రశాంతమైన వాతావరణం లో పది పరీక్షలు

**- పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి**
**-మూడు కేంద్రాల్లో 580 మంది విద్యార్థులు,36 మంది సిబ్బంది ఎంఈఓ శ్రీనివాసరెడ్డి**



అక్షర విజేత కొండపాక

పదో తరగతి పరీక్షలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేటట్టు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 580 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు.కొండపాక బాలుర పాఠశాల కేంద్రంలో 233 మంది విద్యార్థులు,కొండపాక ఆదర్శ పాఠశాల కేంద్రంలో 240 మంది,దుద్దెడ ఉన్నత పాఠశాల కేంద్రంలో 107 మందిని కేటాయించినట్లు తెలిపారు. ఎందుకుగాను ముగ్గురు చీఫ్ సూపర్డెంట్లు, ముగ్గురు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు , 30 మంది - ఇన్విజిలేటర్లు విధులు నిర్వహిస్తున్నారు. అదనంగా నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా విధులు నిర్వహిస్తున్నారన్నారు.పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి వసతి, ఫర్నిచర్, ఫ్యాన్లు విద్యుత్ సదుపాయం తదితర అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. .ప్రతి విద్యార్థి సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఉదయం 9.30 కు పరీక్షలు ప్రారంభమవుతాయని గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు.ప్రతి పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ ఉంటుందని ప్రజలు గమనించాలన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత చారిత్రాత్మకమైన రోజు

**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన**
**- జిల్లా కార్యదర్శి కాంగ్రెస్ యువ నాయకులు అనిల్ కుమార్ గౌడ్**

అక్షర విజేత, తాండూరు



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించేందుకు సాహసం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బీసీ సామాజిక వర్గం ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రం కూడా చేయలేని సాహసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించి విద్యా ఉద్యోగ రాజకీయాలలో సైతం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన చరిత్ర కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు దేశ చరిత్రలోనే ఎవరు చేయలేని విధంగా బీసీ కులగనన చేసి ఆదర్శవంతంగా నిలిచినన్నారు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**-మాజీ సర్పంచ్ కందూర్ ఐలయ్య**



అక్షర విజేత కొండపాక

కుకునూరు పల్లి మండల పరిధిలోని లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మాజీ సర్పంచ్ కందూరి ఐలయ్య విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. బుధవారం నాడు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఐలయ్య పాల్గొని ప్యాడ్ తో పాటు పెన్నులు విద్యార్థులకు అందించి ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సంపాదించాలని ఆకాంక్షించారు జరగబోయే పరీక్షలు విద్యార్థులు 10/10 మార్కులు వచ్చే విధంగా బాగా చదివి లకుడారం గ్రామానికి మంచి పేరు తల్లిదండ్రుల గౌరవం పెంచాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు...

అక్షర విజేత నేలకొండపల్లి



పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామంలో వడ్డే ఆండాలమ్మ దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షులు బోయిన వేణు.... వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు...ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,నేలకొండపల్లి మండలం ,కాంగ్రెస్ నాయకుడు వడ్డే జగన్ మాజీ ఎంపీటీసీ సూరపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అక్షర విజేత కొండపాక**

కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ అధ్యక్షుడు నూనె కుమార్ బుధవారం పంపిణీ చేశాడు. గ్రామానికి చెందిన చైతన్యకు 27వేలు, సుధాకర్ కు 21వేలు, వెంకటయ్య కు 18వేలు, నరసింహులుకు 27వేల చెక్కులు మంజూరయ్యాయి. వాటిని పంపిణీ చేశారు.

# పకడ్బందీగా పది పరీక్షలు.

## మండల విద్యాశాఖధికారి దామాల పుల్లయ్య.

**అక్షర విజేత బోనకల్ :**



మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు మండల విద్యాశాఖధికారి దామల పుల్లయ్య తెలిపారు. మండలంలో జానకిపురం, రావినూతల, బోనకల్,ల లోని పరీక్ష కేంద్రాలలో 396 మంది విద్యార్థులు పరీక్ష లకు హాజరువుతున్నారని, వారికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని అన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అపోహలు నమ్మవద్దని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12. 30 గంటలకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకునేలా తల్లిదండ్రులు చూడాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ప్రశాంతంగా ఏకాగ్రతతో పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించి పది ఫలితాలలో బోనకల్ మండలం ను ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం హర్షనీయం

## -సీఎం రేవంత్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

## -బషీరాబాద్ మండల మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్,కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత, తాండూరు**



ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో బిల్లు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, బుధవారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బాలకృష్ణ ,నర్సింలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, నర్సింలు, అంజిలప్ప, మల్లికార్జున్, వెంకటప్ప రాము నాయక్ పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 సంవత్సరాల కష్టపడ్డ మందకృష్ణ మాదిగ కల నెరవేరిందని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి దామోదరం రాజనర్సింహ, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా వర్గీకరణ చేస్తామని చెప్పారు చేసి చూపించారు ఆ ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ బిల్లు హర్షనీయం

## - బిఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్

**అక్షర విజేత:రఘునాథపల్లి:**



శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం హర్షణీయమని జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ రఘునాథపల్లి మండల కోఆర్డినేటర్ ముసిపట్ల విజయ్ అన్నారు. బుధవారం అయన మాట్లాడుతూ మాదిగల ఆర్థిక స్థితి గతులపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం న్యాయమైన ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ పార్టీ మొదటి నుండి మద్దతు పలుకుతున్నదని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి 2014లోనే ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నాన్చివేత ధోరణిని నిరసిస్తూ అప్పట్లో బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్ లో కేంద్రాన్ని ప్రశ్నించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎస్సిల జనాభను సమగ్రంగా సేకరించి అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పూర్తయితే ప్రభుత్వ ఉద్యో గాల్లో, రాజకీయాల్లో అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆకాంక్ష నెరవేరడానికి మందకృష్ణ మాదిగ, పోరాట వీరులుగా నిలబడ్డ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు, యావత్తు మాదిగ జాతికి, అండగా ఉన్న సమాజానికి ముసిపట్ల విజయ్ ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలపై మున్సిపల్ అధికారులు పర్యటన.





## -10వ తేదీన ఇబ్రహీంపట్నం కమిషనర్ రవీందర్ సాగర్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఇబ్రహీంపట్నంలో ఏకలవ్య నగర్ కాలనీ, మంచాల్ రోడ్ స్థానిక సమస్యలపై పర్యట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పర్యటన చేయడం జరిగింది. ఈ నెల 10వ తేదీన ఇబ్రహీంపట్నం కమిషనర్ రవీందర్ సాగర్ కి స్థానిక సమస్యలపై మెమోరాండంతో ఇవ్వడంతో కమిషనర్ స్పందించి బుధవారం ప్రజల సమస్యలపై తెలుసుకోవడానికి ఏకలవ్య నగర్ కాలనీ, మహంకాళి నగర్, మంచాల్ రోడ్డు బృందావన్ కాలనీ, త్రిశక్తి కాలనీ పలుకాలనీలలో తిరగడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.సామెల్ మాట్లాడుతూ మహంకాళి నగర్, ఏకలవ్యనగర్ కాలనీ, బృందావన్ కాలనీ, త్రిశక్తి కాలనీలో ప్రజల సమస్యలు విపరీతంగా ఉన్నందున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కమిషనర్ సహకరించడంతో సమస్యలు పై పర్యటన చేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ తో పాటు మున్సిపల్ ఇంజినిర్ గుణాకర్, మున్సిపల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ బాబురావు, టౌన్ ప్లానింగ్ అధికారి దినేష్, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్ రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, పలుకాలనీలలో పర్యటన నిర్వహించడం జరిగింది.ఆయా కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సిసి రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, నీటి సమస్య విపరీతంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రజల సమస్యలు వెంటనే తీర్చాలని కోరడం జరిగింది. స్థానిక మున్సిపల్ కమిషనర్ సమస్యలపై స్పందించి ప్రజల సమస్యలు తీరుస్తానని అనుకూలంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి చింతపట్ల ఎల్లేశా, మున్సిపల్ కమిటీ సభ్యులు, చీమల ముసలయ్య చెనమోని శంకర్, నూతనగంటి పురుషోత్తం, అంబేద్కర్ శాఖ కార్యదర్శి మల్లెల దశరథ, కె.బాలరాజ్ సుశీల, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు





## -ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరుల త్యాగ ఫలితమే

## -మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాటాల స్ఫూర్తితోనే సాధించుకున్న వర్గీకరణ

## -విజయోత్సవంలో పాల్గొన్న టిడిపి,బిజెపి,జనసేన

**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎస్సీ వరికరణ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఏకాగ్రీవ తీర్మానంతో ఆమోదం పొందిన శుభ సందర్భంగా బుధవారంఎర్రుపాలెం అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు టిడిపి,జనసేన, బిజెపి నాయకుల సంఘీభావంతో పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కార్యసాధకుడు, విజయశీలుడు, అలుపెరగని పోరాటయోధుడు,మాదుగుల ఆరాధ్యదైం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి టపాసులు పేల్చి స్వీట్లు పంచి వర్గీకరణ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.మూడు దశాబ్దాల మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితమే వర్గీకరణ సాధ్యమైందని 59 కులాలకు సమన్వయం జరిగిందని తెలుగుదేశం తెలంగాణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దోమందులసామేలు హర్షం వ్యక్తం చేశారు. ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రాణార్పణ చేసిన అమరులకు ఈ వర్గీకరణ అంకితం అని భవిష్యత్తులో జాతి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాయకుని పోరాటానికి తమ సహకారం అందిస్తానని అన్నకు భరోసా ఇచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ అతిథులు సమక్షంలో విజయోత్సవ కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. బిజెపి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరావు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ కృష్ణమాదిగకు హామీ మేరకే ఈ వర్గీకరణ సాధ్యమైందన్నారు.వర్గీకరణ కోసం కీలకమైన పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, దామోదర రాజనర్సింహకు, ఉత్తంకుమార్ రెడ్డికి, సీతక్కకు సహకరించిన ప్రతి పార్టీ నాయకులకు జాతి పక్షాన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి ప్రభాకర్ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి మండల నాయకులు గట్టుగుండె కిషోర్ మాదిగ, బిజెపి జిల్లా నాయకులు దేవరకొండ కోటి మాదిగ, జనసేన మండల కోఆర్డినేటర్ మిర్యాల నాగేశ్వరావు,ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు జ్వాలా సురేష్ మాదిగ,సగ్గుర్తి ముత్యాలరావు మాదిగ, మొగులూరు మోహన్ మాదిగ, జి. కమలాకర్ మాదిగ, ఉప్పెల్లి జాను మాదిగ,ఆరుకుట్ల బాబురావు మాదిగ ,పల్లె కంటి సుధీర్ మాదిగ,నండ్రు పుల్లారావు మాదిగ,గట్టిగుండి రాజేష్ మాదిగ,జి శీను మాదిగ, బొక్క రమేష్ మాదిగ, లంక బాబురావు మాదిగ, ఇనపనూరి రామారావు మాదిగ,కూరపాటి చిన్నస్వామి మాదిగ,కనపర్తి వెంకటరత్నం మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి కార్యకర్తలు అభిమానులు తదితరు నాయకులు పాల్గొన్నారు

# తడ్కల్ లో ఎమ్మార్పీఎస్ నాయకులు డప్పు చప్పులతో

# సంబరాలలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మార్పీఎస్ అలిగే జీవన్

**అక్షరవిజేత,కంగ్టి :**

కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో నారాయణఖేడ్ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అలిగే జీవన్,క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ ఆధ్వర్యంలో తడ్కల్ లో బుధవారం బసవేశ్వర చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పు చప్పులతో బాణాసంచాలు పేలుస్తూ డప్పు చప్పులతో నాట్య ప్రదర్శనలు,సంబరాలు చేశారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నినాదాలు చేశారు.అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మాదిగ సోదరులు ఘనంగా పాలాభిషేకం చేశారు.మాదిగ అమరవీరులకు ఘన నివాళు లర్పించారు.నారాయణఖేడ్ కన్వీనర్ అలిగే జీవన్ మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన పొందిందన్నారు.జనాభా ప్రతిపాదికనా ఏదైతే మేము కోరుకున్నామొ మా జనాభా ప్రకారం 11% కోరడం జరిగింది.దానికి కోసం కూడా భవిష్యత్తులో పోరాటం చేస్తాం.ఈ అసెంబ్లీలో ఆమోదించినటువంటి బిల్లును స్వాగతిస్తున్నాం.మా కల నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది.ఈ దేశంలో మూడు ఉద్యమాలు జరిగినాయి.మొదటిది స్వాతంత్రం ఉద్యమంలో అనేకమంది అమరవీరులు అయినారు.రెండవది తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది అశ్రువులు బాసినరు.మూడవది మాదిగ దండోరా ఉద్యమంలో 24 మంది అమరులైనారు.అనేకమంది త్యాగాలు విడిచిపెట్టిన కుటుంబాలను ఆదుకోవాలని,ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయో ఆ కుటుంబాలకు అందజేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ ఎస్సీలు ఉన్న 59 కులాలను సమానంగా పంచాలని లేకుంటే ఉద్యమం చేపడుతామని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**“తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాదిగ “**

మాట్లాడుతూ..తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదించిన సందర్భంగా ఇన్ని సంవత్సరాలుగా అండగా ఉన్న ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు పత్రిక విలేకరులకు,పోలీసు శాఖ వారికి,పరిపాలన అధికారులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం అమరవీరుల త్యాగం కు దక్కిన ఫలితం ఈ వర్గీకరణ ఉద్యమం కై తన జీవితాన్ని త్యాగం చేసిన మందకృష్ణ మాదిగ అన్న కి యావత్ మాదిగ సమాజం చాలా రుణపడి ఉంది.మాదిగ సమాజం ఇప్పుడు మరియు ఎల్లప్పుడూ మందకృష్ణ మాదిగ కి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య బాన్సువాడ సాయిలు,సహకార దర్శి చిలుక గంగారం,డప్పుల అధ్యక్షులు ఎం యాదయ్య, ఉపాధ్యక్షులు మోషే, ప్రధాన కార్యదర్శి లింగోల గంగారం,చాప్ట పవన్ కుమార్,మోజెస్,యం.జైపాల్, గాంధీనగర్ యేసు,చిలుక నవీన్,లింగోల సాయిలు,ఎర్రోళ్ల రాజు,జబ్బ సాయికుమార్ జబ్బా నాని,మేత్రి బాలయ్య మేత్రి,యేసయ్య,జంగ్గి బి,తుకారాం,మేత్రి,నర్సింలు,మేత్రి జైపాల్,మేత్రి కిష్టయ్య,వాల్మార్ మాణిక్,మేత్రి తుకారాం,ఎర్రోళ్ల యాదయ్య ఎర్రోళ్ల మల్లయ్య,ఎర్రోళ్ల రమేష్ ఎర్రోళ్ల రాజు,ఎర్రోళ్ల పర్వయ్య,ఎర్రోళ్ల నవీన్,దొడ్డు సాయిలు,చిలక రాములు,జోగు పోచయ్య,వజ్రకండి సాయిలు, గాంధీనగర్ సందీప్,ఎర్రోళ్ల నాగేష్,ఎర్రోళ్ల ఆకాష్,ఎర్రోళ్ల సామ్సన్,ఎర్రోళ్ల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.







# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం. నేలకొండపల్లిలో

**అక్షర విజేత నేలకొండపల్లి**

మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటపలితమే ఎస్సీ వర్గీకరణ మాదిగ అమరవీరులకు అంకితం 59 కులాల కు సమన్యాయం జరగాలని కోరుతూ 2024 ఆగస్టు 1 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను అసెంబ్లీలో బిల్లును ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్ పాస్ చేయడం జరిగింది ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు మాదాసు.వెంకన్న మాదిగ అధ్యక్షతన జరిగిన పాలాభిషేకం కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కేంద్రంలో ఈరోజు ఎంఆర్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాల భిషేకం చేయడం జరిగింది పద్మశ్రీమంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో జాతి కోసం జాతి ప్రయోజనాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప నాయకుడు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటలే కాకుండా సమాజంలో ఉండబడేటువంటి అన్ని వర్గాల ప్రజల కోసం ఉద్యమాలు చేసిన నాయకుడు వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమంలో నాయకులు కార్యకర్తలు ఎస్సీ వర్గీకరణ కోసం వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వర్గీకరణ కోసం వారి అమూల్యమైన ప్రాణాలను అర్పించారు అమరులైనారు ఎంతోమంది జైలు జీవితాలను గడిపారు నిర్బంధాలకు గురైనారు వారి త్యాగాల ఫలితమే. సమాజం లో ఉండబడే అన్ని వర్గాల ప్రజలు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించారు అందువల్లే ఈరోజు ఎస్సీ వర్గీకరణను సాధించుకున్న మాని వర్గీకరణ పోరాటంతో ఎన్నో నిర్బంధాలు అరెస్టులు అవమానాలు వీటన్నిటిని ఎదుర్కొని వర్గీకరణ సాధించుకున్నామని మనం ఇప్పుడు సాధించుకున్న వర్గీకరణ మాదిగ



అమరవీరులకు అంకితం అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు పగిడికత్తుల వీదయ్య మాదిగ తోర్ల వెంకన్న మాదిగ పొట్ట పెంజర బాలస్వామి మాదిగ తోళ్ల సురేష్ మాదిగ వడ్లమడి ప్రసాద్ మాదిగ పల్లె పొంగు వడ్లమూడి వెంకటేశ్వర్లు భరణి చెరుకుపల్లి సురేష్ మాదిగ కుక్కల మహేందర్ ఎక్స్ ఎంపీటీసీ సోమపొంగు ఇస్సాకు మాదిగ పల్లె పొంగు బాబు మాదిగ ఏతాకుల శ్రీనాథ్ మాదిగ మాదిగ గుడిపాటి ముక్కంటి మాదిగ చామలేటి శ్రీనివాస్ మాదిగ పగటి కత్తుల శ్రీను మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పదవ తరగతికి ఎగ్జామ్ కిట్టు ను అందించిన జుర్రు పరుశురాం యాదవ్





**అక్షరవిజేత , చిన్నంబావి :**

చిన్నంబావి మండల పరిధిలోని జెడ్ పి హెచ్ ఎస్ అయ్యవారిపల్లి పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థి, విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్ను, పెన్సిల్, స్కేల్, ఎరేజర్ వంటి ఎక్సమ్ కిట్టు ను తన సొంత డబ్బులతో అందించడం జరిగింది. అంతేకాకుండా జెడ్ పి హెచ్ ఎస్ అయ్యవారిపల్లి లోని పదవ తరగతి విద్యార్థి, విద్యార్థినిలు ఎవరైనా ఈ పబ్లిక్ పరీక్షలో 10/10 లేదా 9.9 మార్క్స్ పర్సంటేజ్ సాధించిన ఎవరికైనా ఎంతమందికైనా మూడు వేల రూపాయలను బహుమతిగా అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు మంచిగా రాయాలని అందరికీ ఆల్ ద బెస్ట్ తెలియజేయడం జరిగింది. తాను చేసిన ఈ సహయని ప్రోత్సహిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకుంటూ జుర్రుపరుశురాం యాదవ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జగదీష్ మరియు యూత్ ఉపాద్యక్షుడు విభిషణ్ యాదవ్, వై స్వామి, శంకర్ యాదవ్ , ప్రణవ్ శివ, యుగేందర్, అంజి, దేవేందర్,లోకేష్, టోని,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జాబ్ కార్డుకి వంద రోజులు పని కల్పించాలి..

**-నూరు శాతం పన్ను వసూలు చేయాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ప్రతి జాబ్ కార్డుకి వంద రోజులు ఉపాధి హామీ పనులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. బుధవారం ఆత్మకూరు (ఎస్ )మండలం నెమ్మికల్ గ్రామం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉపాధి పనులు చేస్తున్నా వారి హాజరు వివరాలు పరిశీలించగా గ్రామం లో 120 మంది రావటంతో ప్రతి రోజు 200-250 కి పైగా హాజరు అయ్యేలా అవగాహన కల్పించాలని, భూమిలేని నిరుపేదలైన జాబ్ కార్డులోని కుటంబ సభ్యులందరు కలిసి 100 రోజులు పని చేస్తేనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కి అర్హులు కాబట్టి ప్రజలకి అవగాహన కల్పించి ఎక్కువ మొత్తంలో హాజరు అయ్యేలా చూడాలని సూచించారు.ఎండ రాకముందే ఉదయం 7 గంటలకి వచ్చి మధ్యాహ్నం 12 వరకు పనులు ముగించుకొని వెళ్లాలని సూచించారు.తదుపరి నెమ్మికల్ గ్రామంలో ఇంటి పన్ను ఎంత శాతం వసూలు చేసారని అడగగా గ్రామం లో 79 శాతం వసూలు అయిందని,ఆత్మకూరు ఎస్ మండలంలో 78 శాతం వసూలు చేశామని ఎంపిడిఓ తెలిపారు.ప్రతి గ్రామంలో నూరు శాతం పన్ను వసూలు చేయాలని



ఆదేశించారు.అంతకుముందు నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం కేమిస్త్రి పరీక్ష ను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ హసీం, ఎంపీ ఓ ఈశ్వర్, ఈ సి అరుణ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఫారం -6,7,8 లపై ఏమైనా సందేహాలుంటే రాజకీయ పార్టీ ప్రతినిధులు పిర్యాదు చేయాలి.

**-బూత్ లెవెల్ ఏజెంట్ జాబితా అందజేయాలి.**

**-మరణించిన వారి ఓట్లు విచారించి తొలగించాలి.**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ఫారం-6,7,8 లపై ఏమైనా సందేహాలుంటే రాజకీయ పార్టీ ప్రతినిధులు పిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి లో అన్ని పార్టీల ఏజెంట్ ల జాబితాను త్వరగా అందజేయాలనీ సూచించారు.జిల్లాలో 29 నవంబర్ 2024 నుండి నేటి వరకు కొత్త ఓటు కొరకు ఫారం-6 లు 4707 స్వీకరించగా 2927 అంగీకారం తెలపగా 958 తిరస్కరణ కి గురైనవి మిగిలిన 822 పెండింగ్ లో కలవని,ఓటు తొలిగించుటకు ఫారం-7 లు 2397 వచ్చాయని వాటిలో 1547 ఆమోదించగా, 275 తిరస్కరించామని మిగిలిన 575 పెండింగ్ లో ఉన్నాయని, మార్పులు చేర్పులు కొరకు ఫారం-8 లు 8439 వచ్చాయని వాటిలో 5689 ఆమోదం తెలపగా, 1233 తిరస్కరణ చేశామని మిగిలిన 1517 వివిధ దశలలో పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ఫారం-6,7,8 లపై ఏమైనా సందేహాలు ఉంటే పిర్యాదు చేయవచ్చు అని తదుపరి బూత్ లెవెల్ లో విచారణ చేపిస్తామని తెలిపారు.మరణించిన వారి ఓట్లు తొలిగించ్చేటప్పుడు



గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలించాలని లేదా మరణ ధ్రువీకరణ పత్రం లేదా కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకొని ఫారం -7 ద్వారా తొలగించాలని సిబ్బందికి సూచించారు.ఎపిక్ కార్డులు జాగ్రత్తగా పరిశీలించి పోస్టల్ శాఖ ద్వారా లబ్దిదారులకి పోస్ట్ చేయాలని,గ్రామ పంచాయతీ లలో, మున్సిపాల్టీ లలో ఒకే వ్యక్తికి డబుల్ ఓటు రాకుండా మరల ఒక్కసారి ఓటర్ జాబితా పరిశీలించాలని సూచించారు.పోలింగ్ స్టేషన్ లలో ఏమైనా మార్పులుంటే ఎలక్షన్ కమిషన్ కి తెలియపర్చాలని సూచించారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరరావు, బి జే పి నుండి హబీబ్, బి ఆర్ ఎస్ నుండి సత్యనారాయణ,బి ఎస్ పి నుండి , సి పి ఐ (యమ్) నుండి, వై ఎస్ ఆర్ సి పి నుండి రమేష్, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డి టి వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలవద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**: జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్**

**- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ సిబ్బంది ఏర్పాటు**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163బిఎన్ఎస్ఎస్ యాక్ట్ భారతీయ నాగరిక్ సురక్షా సంహిత అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ బుధవారం రోజు ఓ ప్రకటనలో తెలిపారు జిల్లా వ్యాప్తంగా 6779 విద్యార్థులకు 36 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు అదేవిధంగా ఏలాంటి సభలు సమావేశాలు ర్యాలీలకు మైకులు డిజేలతో ఉరేగింపులు ధర్నాలు ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్ జిరాక్స్ షాపులు స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సెక్షన్ 163బిఎన్ఎస్ఎస్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు

# విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రాష్ట్ర బడ్జెట్.

**-విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.**

**-విద్యను ప్రైవేటు పరం చేసేందుకు ఈ తరహా బడ్జెట్.**

**- ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించకుండా కేవలం మొక్కుబడిగా 7.5% నిధులు కేటాయించడం అంటే విద్యను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు.ఈ రోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన 7.5% నిధులు ఉద్యోగుల జీతాలకు మాత్రమే కేటాయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15% నిధులు కేటాయిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం అని డబ్బాలు కొట్టుకునే ప్రభుత్వం నిధులు లేకుండా అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందని ప్రశ్నించారు. విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకుండా, పెంచిన కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా, నాణ్యమైన ఆహారాన్ని సంక్షేమ హాస్టల్లో అందించకుండా విద్యాభివృద్ధి ఏ విధంగా జరుగుతుందన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులు విద్యకు దూరం చేయడానికి మాత్రమే ఈ రాష్ట్ర బడ్జెట్ ఉంటుందే గాని విద్యార్థులకు పురోగభివృద్ధి దిశగా ఉండదన్నారు. పేద విద్యార్థులకు అండగా ఉంటాం, పేదలకు అండగా ఉంటాం అంటూ గొప్పలు చెప్పుకోవడమే కాదని ఆచరణలో చూపించాలన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థి సంఘాలతో చర్చించి విద్యారంగానికి అవసరమైన బడ్జెట్ను కేటాయించి, విద్యారంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

# జనగామకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలి



**అక్షర విజేత:రఘునాథపల్లి:**

జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు నామకరణ చేయాలని మాజీ వైస్ ఎంపీపీ, గౌడ సంఘం జిల్లా నాయకులు మల్కపురం లక్ష్మయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 21న జనగామ కలెక్టరేట్ వద్ద పాపన్న జిల్లా సాధన కోసం చేపట్టిన ధర్నా వాల్ పోస్టర్లను బుధవారం మండల కేంద్రంలో గౌడ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మయ్యగౌడ్ మాట్లాడుతూ....... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రభుత్వం వెంటనే గెజిట్ విడుదల చేసి జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలన్నారు. పాపన్న జిల్లాగా పేరు నామకరణ చేసే వరకు గౌడ సంఘాలతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో గోపా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుల్ల రవిగౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, నాయకులు మల్కపురం శ్రీకాంత్ గౌడ్, బాల్నె శ్రీనివాస్ గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్, బత్తిని మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి దండ్రుల జ్ఞాపకార్థం వైకుంఠ రథమ్ విరాళం





**-వైకుంఠ రథమ్ అందజేసిన గౌతమీ విద్యాసంస్థల అధినేత దంపతులు**

**- ముఖ్య అతిథులుగా ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ తహసీల్దార్ పివి రామకృష్ణ**

అక్షర విజేత తిరుమలాయపాలెం

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో గౌతమీ విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు తన తల్లిదండ్రులు అయినా కీర్తిశేషులు కాంపాటి వీరస్వామి, పిచ్చమ్మ జ్ఞాపకార్థం ఉచిత వైకుంఠ రథాన్ని బుధవారం గ్రామపంచాయతీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౌ% తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనిషి బతికున్నన్నీ రోజుల కంటే చనిపోయినప్పుడు చివరి మజిలీ కార్యక్రమాలకు సహాయపడాలనుకుని 10 లక్షల రూపాయలతో వైకుంఠ రథాన్ని గ్రామ ప్రజలకు అందజేశానన్నారు. చుట్టుపక్కల నాలుగు గ్రామాలలో పిండిప్రోలు,ఎదులచెరువు, కేశాపురం పాపాయిగూడెం . ఈ నాలుగు గ్రామాలలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియల నిర్వాణ కోసం ఈ వైకుఠ రథం ఉపయోగపడుతుందన్నారు. కావున నాలుగు గ్రామాల గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తన గ్రామానికి తన వంతుగా గ్రామ అభివృద్ధికి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కాంపాటి బాబురావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ ఊరు నాకేమిచ్చింది?' అనుకోలేదాయన!'పుట్టి పెరిగిన ఊరికి నేనేం ఇవ్వగలను' అనుకున్నారు.కన్నభూమి రుణం తీర్చుకోవడం అంటే ఏమిటో కండ్లకు కడుతున్నారు. .10 లక్షలతో పిండిప్రోలు గ్రామానికి వైకుంఠ రథం అందజేసిన గౌతమీ విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు ప్రమీల దంపతులు అని అన్నారు అలాగే, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని ఉద్దేశంతో కార్పొరేట్ స్కూల్‌ను తలదన్నే ల గౌతమి స్కూల్ కట్టించి 'శభాష్' అనిపించుకున్నారు. సొంత లాభం సొంతం మానుకొని స్వగ్రామం కోసం పాటుపడుతున్నారు.. పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంపాటి బాబురావు అని అన్నారు. అలాగే ఎమ్మార్వో పివి రామకృష్ణ మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే సొంత ఊరును, అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తాము పుట్టి పెరిగిన సొంత ఊరు కోసం సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి,రూ.10 లక్షలతో పిండిప్రోలు గ్రామానికి వైకుంఠ రథం అందజేసిన గౌతమీ విద్యాసంస్థల అధినేత కాంపాటి బాబురావు ప్రమీల దంపతులు వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.కన్నతల్లితో సమానమైన సొంత గ్రామంతో అనుబంధం పేగు బంధం లాంటిది అలాంటి సొంత ఊరిపై ఉన్న మమకారంతో ధనార్జనే ముఖ్యం కాదని నిరూపించారని ప్రశంసించారు. సొంత గ్రామ అభివృద్ధే లక్ష్యంగా భావించి సేవా కార్యక్రమాలు చేస్తున్న కాంపాటి బాబురావు ప్రమీల దంపతులు అందరికీ ఆదర్శం అన్నారు. పుట్టిన ఊరుకు మంచి చేయాలనే ఆలోచనను ప్రతి ఒక్కరూ కలిగి ఉండి ,సామాజిక కార్యక్రమాలు నిర్వహించి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి పంచాయతీ సెక్రెటరీ సుజాత ,సిపిఎం నాయకులు దొండేటి ఆనందరావు, పప్పుల ఉపేందర్,పప్పుల ప్రసాద్ దొండేటి నిర్మల్ రావు,పిట్టల పాపారావు,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గోవింద సురేష్, చించిరాల నాగభూషణం, కిన్నెర రమేష్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ రావూరి,యాకోబు, ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు కన్నోజు భాస్కర్ చారి ,ఎడ్ల ముత్తయ్య, కాంపాటి శ్రీనివాసరావు,కెవిపిఎస్ నాయకులు సుందరయ్య,నవీన్, చుట్టుపక్కల నాలుగు గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పిండిప్రోలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీస్ తో భాగస్వామ్యం కావాలి.

**-స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సందర్భంగా పటిష్ఠమైన పోలీసు నిఘా ఏర్పాటు చేస్తున్నాము.**

**-ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసే ఎంతటి వారినైనా ఉపేక్షించం.**

**-కఠిన చర్యలు తీసుకుంటాం.**

**-మల్టీజోన్ ఐజిపి టు సత్యనారాయణ**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని, దీనికి పౌరులు భాగస్వామ్యం కావాలని మల్టీ జోన్ 2 ఐజి శ్రీ సత్యనారాయణ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లాని సందర్శించిన సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ తో కలిసి పోలీసు అధికారులకు ముఖ్యమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే వారిపై నిగా ఉంచాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో అనుక్షణం పర్యటిస్తూ ప్రజలతో మమేకమై శాంతియుత సమాజంలో పౌరల ప్రజల పాత్ర పై, అసాంఘిక చర్యల నిరోధం, సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈనాటి సమాజంలో ఆధిపత్యం కోసం దాడులు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయమని, ఇది చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీలలో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పడం కోసం పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సమస్యలు సృష్టిస్తే సహించేది లేదని అన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ గ్రామాలు పట్టణాలు కాలనీలలో పర్యటిస్తూ సమస్యలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. పౌరులు ఎవరు కూడా చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు, సమస్యలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలని తెలిపినారు. పోలీసు అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. సమాజంలో అల్లర్లు, అరాచకాలు సృష్టిస్తామంటే పోలీసులు చూస్తూ ఊరుకోరని, అలాంటి వారిపై కఠినాతి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. సమస్యలు సృష్టించే వారిపై రౌడీషీటర్స్ పై ప్రత్యేకంగా నిఘ ఉన్నదని తెలిపారు. పౌరులు అందరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని ఐ జి సత్యనారాయణ అన్నారు.

# పకడ్బందీగా 10 వ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు



తాండూరు, అక్షర విజేత:

పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్లు లింగానాయక్, సుధీర్ కుమార్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. తాండూర్ నియోజకవర్గంలోని తాండూర్, పెద్దముల, యాలాల్, బషీరాబాద్ మండలాల్లో ఈ నెల 21 నుండి నిర్వహించే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి బుద వారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలి అని అధికారులను ఆదేశించారు.ఎట్టి పరిస్థితిలో మొబైల్ అనుమతించమని తేల్చి చెప్పారు. తాగునీటి సౌకర్యం కూడా కల్పించాలని కోరారు. తాండూరు టౌన్, రూరల్ కలుపుకొని 13 సెంటర్లు,పెద్దేముల్ లో మూడు, యాలాల్ 4, బషీరాబాద్ 2 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఓ ర రేణుకా దేవి కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి ఎమ్మార్వో తారా సింగ్ ఎంపీడీవో విశ్వప్రసాద్ పాల్గొన్నారు



# హత్య కేసును త్వరలో చేదిస్తాం మల్టీ జోన్ 2 ఐజిపి సత్యనారాయణ





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో ఇటీవల ప్రత్యేక గురైన మాజీ సర్పంచ్ చక్రయ్య గౌడ్ ను హత్య కేసును త్వరలో చేదిస్తామని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని మల్టీజోన్ 2 ఐజిపి సత్యనారాయణ చెప్పారు. నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో హత్యకు గురైన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య కుటుంబంతో ఐజి సత్యనారాయణ, ఎస్పీ నరసింహ లు బుధవారం మాట్లాడారు. గ్రామంలో పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ మిర్యాల గ్రామం మాజీ సర్పంచ్ హత్యలో సొంత బంధువుల హస్తం ఉన్నట్లు గుర్తించాం అని అన్నారు.హత్యలో సొంత అల్లుళ్ళే ప్రాధాన పాత్ర పోషించారునీ, ఈ కేసును సీరియస్ గా తీసుకున్నాం అని ఇంకా పూర్తిస్థాయిలో విచారణ కొనసాగుతుందనీ వివరించారు.హత్యలో పాత్ర ఉన్న ఏ ఒక్కరిని వదిలిపెట్టం అని స్పష్టం చేశారు. ఇప్పటికే 9 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నాం అని వెల్లడించారు.జిల్లా ఎస్పీ నరసింహ పర్యవేక్షణలో 5 ప్రత్యేక టీములను ఏర్పాటు చేసాం అని తెలిపారు.కేసుని త్వరలోనే చేదిస్తామని స్పష్టం చేశారు. అనుమానితులు అక్రమ భూ సెటిల్మెంట్లు చేస్తునట్లు గుర్తించాం అని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు.హత్య విషయంలో అజాగ్రత్తగా ఉన్న అధికారులకు మెమోలు జారీ చేస్తాం అని, రానున్న స్థానిక ఏన్నికల నేపథ్యంలో సున్నితమైన గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చూస్తున్నట్లు ఐ జి సత్యనారాయణ వివరించారు. ఇంకా ఐజి తో పాటు సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ అడిషనల్ ఎస్పీ మేక నాగేశ్వరరావు, డిఎస్పి జి. రవి, సిఐలు,ఎస్సైలు ఉన్నారు.

# సూర్యాపేట డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఎక్స్ అఫీషియో మెంబర్స్ గా ఎంపికైన న్యాయవాదులు



**-గుంటూరు మధు, అల్లంనేని వెంకటేశ్వరరావు .**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోర్టులోని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఎక్స్ అఫీషియో మెంబర్స్ గా సూర్యాపేట బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు గుంటూరు మధు , అల్లంనేని వెంకటేశ్వరరావు, సోషల్ వర్కర్ నల్లపాటి మమత ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆదేశానుసారం స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నామినేటెడ్ ఎక్స్ అఫీషియో మెంబర్స్ గా వీరిని నియమించారు. స్పెషల్ ఇంట్రెస్టెడ్ ఇన్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ లీగల్ సర్వీసెస్ స్కీమ్స్ విభాగం కింద సీనియర్ న్యాయవాది గుంటూరు మధు , పర్సన్ ఇన్ ద ఫీల్డ్ ఆఫ్ లా విభాగం కింద మరో న్యాయవాది అల్లంనేని వెంకటేశ్వరరావు, సోషల్ వర్కర్ గా సామాజిక కార్యకర్త నల్లపాటి మమతను సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కోసం నియామకం చేశారు .వీరు రెండు సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సెక్రెటరీ లీగల్ అఫైర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ నుంచి ఈ మేరకు మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం శ్యాంశ్రీ , సూర్యపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ పి శ్రీవాణి ఆదేశానుసారం తాము డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేస్తామని, తమకు అప్పగించిన బాధ్యతను తూచ తప్పక నెరవేరుస్తామని పేర్కొన్నారు.జిల్లా జడ్జిలను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎల్ఎస్సి ఎక్స్ ఆఫీసు మెంబర్స్ ఈ మేరకు ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో మంగళవారం సూర్యాపేట జిల్లా కోర్టులోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎం శ్యా%శీ%్రశీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఫర్హీం కౌసర్ లను డి.ఎల్.ఎస్.ఎ. ఎక్స్ ఆఫీసియో మెంబర్ లుగా నియామకమైన న్యాయవాదులు గుంటూరు మధు , అల్లంనేని వెంకటేశ్వరరావు లు మర్యాదపూర్వకంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎం శ్యాంశ్రీ ని, సబ్ జడ్జి పరిహీన్ కౌసర్ లను వారి ఛాంబర్స్ లో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ దపుకు మల్లయ్య , జాయింట్ సెక్రెటరీ వాణీ పెండెం, సీనియర్ న్యాయవాదులు ఎస్ రామరాజు ,ఏ. శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

**-బడ్జెట్ కేటాయింపుల్లో విద్యా రంగం పై చిన్న చూపు**

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి




సూర్యాపేట విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని బడ్జెట్ కేటాయింపుల్లో మొక్కుబడిగా నిధులను కేటాయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం స్థానిక 60 అడుగుల రోడ్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యారంగంపై విద్యార్థులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య తారతమ్య భేదాలు లేకుండా అందరికీ అందినప్పుడే దేశం ప్రగతి బాటలో నిలుస్తుందన్నారు. కానీ పాలకులకు విద్యారంగాన్ని బలోపేతం చేయాలనే చిత్తశుద్ధి లోపించింది అన్నారు. పాలకులు మారిన పరిపాలన విధానం మారడం లేదన్నారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల కాలేదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, అద్దె భవనాల్లో నడుస్తున్నాయని పక్కా భవనాలను నిర్మించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి అన్నారు.విద్యార్థుల కు సరిపడ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంలో , యూనివర్సిటీలలో ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్లను నియామకంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుంది అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించడంమే లక్ష్యంగా ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొఠారి కమిషన్ చెప్పినట్లుగా దేశ జిడిపిలో ఆరు శాతం కేంద్ర బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించడంలో కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి అన్నారు. నేడు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కేవలం 7.57% నిధులు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యారంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో విద్యారంగాన్ని బలోపేతం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, దీపక్, సంతోష్ అరుణ్ నాని అజయ్, వేణు మధు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట సమాచార హక్కు రక్షణ చట్టం అధ్యక్షుడు చెట్టుపెల్లి విజేందర్ ఆధ్వర్యంలో

**-పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్నులు అందజేత**

అక్షర విజేత నల్లబెల్లి

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో నర్సంపేట నియోజక వర్గం లోని నల్లబెల్లి మండలం లో శనిగరం, నారక్కపేట, దుగ్గొండి మండలం మల్లంపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సమాచార హక్కు రక్షణ చట్టం పరకాల అధ్యక్షుడు చెట్టీపెల్లి విజేందర్ 10 వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు,పెన్సిల్ అందజేశారు.అనంతరం విజేందర్ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. నర్సంపేట ఆర్టీఐ ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్ మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణ తో వుండాలని తెలియజేశారు. నర్సంపేట ఆర్టీఐ సభ్యులు అడ్డ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లి దండ్రుల , ఉపాధ్యాయులు ఆశయాలను ,నెరవేర్చాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పింది తుచ తప్పకుండా పాటించాలని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి భవిష్యత్ లో ఉపాధ్యాయుల గర్వించే స్థాయి లో వుండాలని కోరారు.ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సాయం చేసినందుకు సమాచార హక్కు రక్షణ చట్టం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మా విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారని మాట్లాడారు

